THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 | 100221 | సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. | Regd. No. H. 92

సంపుటి: 19 నంచిక: 23 ** హైద్రాబాద్, మంగళవారం 25-1-1966, ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గుర్గాంవద్ద 1970 నాటికి "నెహ్రూ కళానగర్" నిర్మాణం

న్యూఢిల్లీ, జనవరి 24: స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ స్మారకార్థం లలితకళా అకాడమీవారు ఢిల్లీలో "కళానగర్" స్థాపిస్తున్నారు. ఈ "జవహర్లాల్ నెహ్రూ కళానగర్"లో విదేశదేశాల ప్రముఖ శిల్పులు ఇచ్చిన విరాళాలతోగాని లేక ఆ ప్రముఖులు కట్టించినవిగాని శాశ్వతమైన పెవిలియన్లు ఉంటాయి. కళాకారులు నివసించడానికి తమ స్టుడియో ఉంచడానికి ఒక శాలనీ కూడా ఈ కళానగర్‌లో నిర్మాణమవుతుంది. పంజాబ్‌లోని గుర్గాంవద్ద నిర్మాణమయ్యే ఈ కళానగర్ 1970 నాటికి సిద్ధము కాగలదట.

శ్రీమతి ఇందిర ప్రధానిగ 51 మందితో మంత్రివర్గం

రాష్ట్రపతి భవనంలో ప్రమాణ స్వీకారం

కొత్తగా నల్గురు క్యాబినెట్ మంత్రులకు, మరికొందరు కొత్త ఉపమంత్రులకు స్థానం

న్యూఢిల్లీ, జన 24

భారత ప్రథమ మహిళా ప్రధానిగా శ్రీమతి ఇందిరా గాంధి నేటి మధ్యాహ్నం 2-15లకు రాష్ట్రపతి భవన్‌లోని అశోక హాలులో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అధ్యక్షాన పదవీ ప్రమాణ స్వీకారం కావించారు. మొత్తం 51 మంది గల కేంద్ర మంత్రి మండలి సభ్యుల జాబితామ నేటి తెల్లవారుజామున అమె రాష్ట్రపతికి సమర్పించింది. ప్రధాని ఇందిరతర్వాత హోం మంత్రి అగు శ్రీగుల్జారీలాల్ నందా మరి ఆర్గురు క్యాబినెటు మంత్రులు ప్రమాణాలు స్వీకరించారు.

శ్రీమతి ఇందిరా గాంధి, హోం మంత్రి శ్రీనందా, కార్మిక మంత్రి శ్రీ అగజీవనరాం మున్నగు ముఖ్యులంతా రేపు అలహాబాద్ వద్ద త్రివేణి సంగమంలో జరిగే స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి చితాభస్మ నిమజ్జనకు హాజరవుతారు.

నేడు రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణ స్వీకారానికి హాజరుకానివారిలో గనుల శాఖామంత్రి శ్రీ టి. ఎన్. సింగ్, డిప్యూటీమంత్రులు శ్రీమతినందినీ శతపథి, షఫీ ఖురేషీ ఉన్నారు. వీరు తర్వాత ప్రమాణాలు స్వీకరిస్తారు.

శ్రీమతి ఇందిర, శ్రీ నందాల నిమ్మట నేడు శ్రీయుతులు వై. బి. చ్యవన్, జి. ఎస్. పాఠక్. ఎస్. కె. పాటిల్, ఎన్. సంజీవరెడ్డి, సత్యనారాయణసిన్హా, సి. సుబ్రహ్మణ్యం, ఒకట్టుగా ప్రమాణాలుస్వీకరించారు. అనంతరం మరొకట్టుగా శ్రీయుతులు ఎం-సి-చాగ్లా, శచీంద్రచౌదరి, అశోక్ మెహతా, జగజీవనరాం, డి- సంజీవయ్య, మనూభాయిషా, సర్దార్ స్వర్ణసింగ్ పదవీ ప్రమాణాలు స్వీకరించారు.

నేడు ప్రమాణస్వీకారంచేసిన కేంద్ర మంత్రివర్గంలో 16 మంది క్యాబినెట్ మంత్రులు, 18 మంది సహాయ మంత్రులు, 17 గురు ఉపమంత్రులు ఉన్నారు- శ్రీమతి ఇందిరా గాంధి వాయకత్వాన ఏర్పడిన ఈ నూతన మంత్రివర్గంలో విధ మంత్రిత్వ శాఖలను విభజించి కొత్త పోర్టుఫోలియోలను సృష్టించారు-

ఉక్కు-గనులు: పెట్రోలియమ్-రసాయనాలు, సమాచార ప్రసార శాఖలను క్యాబినెట్ హోదా గల మంత్రులకుకాకుండా స్టేట్ మంత్రి హోదా గల మంత్రులకు కేటాయించారు- సాధారణంగా విడిగా వున్నందువల్ల విశాఖాస్పదంగా మారిన సమాజాభివృద్ధి శాఖను ఈసారి ఆహార-వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి-సుబ్రహ్మణ్యానికి అదనముగా అప్పగించారు-ఇంతకు పూర్వం వ్యాయశాఖలో వున్న సాంఘిక కల్యాణశాఖను ఇప్పుడు సాంకేతిక అభివృద్ధి-సరఫరాశాఖమంత్రి శ్రీ కేరఘులామయ్యకు అదనముగా అప్పగించారు. పూర్వంవిడిగావున్న పునరావాస మంత్రిత్వ శాఖను కార్మిక- ఉపాధి కల్పన మంత్రిగా నేడు కేంద్ర మంత్రి వర్గంలో చేరిన శ్రీఅగజీవన్ రామ్ అదనముగా నిర్వహిస్తారు-

ఉక్కు-గనుల మంత్రిత్వ శాఖను విడదీసి ఉక్కు-ఇనుముశాఖగా ఏర్పరచారు-శ్రీ టి-యస్-సింగ్ స్టేటు మంత్రి హోదాలో ఈ శాఖను నిర్వహిస్తారు-గనులను విడగా గనులు-లోహాల శాఖగా ఏర్పర్చి స్టేటు మంత్రి శ్రీయస్-కె-డే కు అప్పగించారు-

ఇంతకు పూర్వము ప్రకటించినట్లు శ్రీ లలిత్‌నారాయణ్ మిశ్రా నీటిపారుదల-విద్యుచ్ఛక్తి శాఖకుకాకుండా ఆర్థిక శాఖలో డిప్యూటీ మంత్రిగా వుంటారని ఒక సవరణ నేడు జారీ అయింది-

శ్రీమతి ఇందిరా గాంధి వాయకత్వాన ఈవేళ ప్రమాణ స్వీకారం చేసిన కొత్త కేంద్ర మంత్రివర్గంలో శ్రీ ఎ. కె. సేన్, ప్రొ॥ హుమాయూన్ కబీరులు వైదొలగగా శ్రీయుతులు జగజీవనరాం, అశోక్ మెహతా, జి. ఎస్. పాఠక్, ఫక్రుద్దీన్ అహ్మద్‌లు కొత్తగా చేరారు. ఉపమంత్రులుగాఉన్న శ్రీయుతులు దినేశ్‌సింగ్, విఠుధేందుమిశ్ర, సి ఆర్. పట్టాభిరామన్, జగన్నాథరావులకు ఇప్పుడు స్టేట్ మంత్రుల హోదా లభించింది. కర్నల్ డి. ఎస్. రాజు కూడా ఈసారి మంత్రి వర్గంలో లేరు.

పూర్తి మంత్రివర్గం

కేంద్రములో నూతనముగా ఏర్పాటైన పూర్తి మంత్రివర్గం వివరాలు ఇవి:

18 గురు క్యాబినెటు మంత్రులు

శ్రీమతి ఇందిరా గాంధి: ప్రధాని, అణుశక్తి వ్యవహారాలు జి- యల్-నందా: హోమ్, స్వరణ్‌సింగ్: విదేశ వ్యవహారాలు,-వై-బి-చ్యవను రక్షణ, ఎస్-కె-పాటిల్: రైల్వేలు. సి- సుబ్రహ్మణ్యం: ఆహార,వ్యవసాయ, సమాజ అభివృద్ధిశాఖలు, సత్యనారాయణ సిన్హా: పార్లమెంటరీ వ్యవహారాలు, కమ్యూనికేషనులు, ఎం- సి- చాగ్లా: విద్య, డి- సంజీవయ్య: పరిశ్రమలు, శచీంద్ర చౌదరి: ఆర్థికశాఖ, అశోక్ మెహతా: ప్రణాళిక వ్యవహారాలు, జగజీవన్‌రాం: కార్మికశాఖ జి-ఎస్-పాఠక్: న్యాయ, యస్- సంజీవరెడ్డి: రవాణా, పౌరవిమానయాన, సిమ్రిగ్, టూరిజం, మనూభాయ్‌షా: వాణిజ్యం ఫక్రుద్దీన్ అలీ అహమ్మదు: ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి

18 గురు స్టేటు మంత్రులు

శ్రీ కె.యల్- పాండే (హోమ్), శ్రీ ఎ-యం-థామస్ (రక్షణ), శ్రీ దినేశ్‌సింగు (విదేశ వ్యవహారాలు), సి-పి-పూణాచా (రవాణా, విమానాయనం సిమ్రింగు, టూరిజం), శ్రీ పి-గోవిందమీనన్ (ఆహార వ్యవసాయం) డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ (రైల్వే), శ్రీ నిలుధేందుమిశ్రా (పరిశ్రమలు), శ్రీ బి-ఆర్-భగత్ (ఆర్థిక), సి-ఆర్-పట్టాభిరామన్ (న్యాయ), శ్రీ మెహర్ చంద్ ఖన్నా (గృహనిర్మాణం, పనులు), శ్రీ టి ఎన్-సింగ్ (గనులు,ఉక్కు) శ్రీ ఓ-వి-అలగేశన్ (పెట్రోలియం, రసాయనాలు), బి- మిశ్రా (పరిశ్రమలు), శ్రీ కె-గురురామయ్య (సాంకేతికాభివృద్ధిసరఫరా, సాంఘికశాస్త్రదత) డా॥ సుశీలానయ్యర్ (ఆరోగ్యము, కుటుంబ నియంత్రణ, శ్రీ రాజ్ బహద్దర్ (సమాచారం, ప్రసారం), డా॥ కె-యల్-రావు (ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి), శ్రీ జగన్నాథరావు (కార్మిక పునరావాస), శ్రీ ఎస్-కె-దే (గనులు లోహాలు).

17 గురు ఉపమంత్రులు

శ్రీ వి-యస్- వాస్కర్ (హోమ్ వ్యవహారాలు), శ్రీ శ్యామ్‌ధార్ మిశ్రా (రక్షణ), శ్రీ శ్యామ్‌నాథ్ (రైల్వే), సాదత్‌ఖాన్ (కార్మిక, ఉపాధి కల్పన, పునరావాస), పి-సి-సేఠి (ఇనుము, ఉక్కు), శ్రీమతి మరకతం చంద్రశేఖర్ (సాంఘిక భద్రత) డి-ఆర్-చవాన్ (ప్రణాళిక), భక్తదర్శన్ (విద్యామంత్రి), బి-యస్-మూర్తి (ఆరోగ్య,కుటుంబనియంత్రణ) అచ్చాసాహెబ్ నింబే (ఆహార, వ్యవసాయం, సామాజికాభివృద్ధి, సహకారము), బి-పి- శుక్లా (పార్లమెంటరీ వ్యవహారాలు, కమ్యూనికేషనులు), శ్రీమతి నందినీశతపథి (సమాచారము ప్రసారం), శ్రీ ఇక్బాల్ సింగ్ (పెట్రోలియం, రసాయనాలు), శ్రీ షఫీ ఖురేషీ (వాణిజ్యం), డా॥ సౌందరరామచంద్రన్ (విద్య), శ్రీఎల్-ఎన్-మిశ్రా (ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి), శ్రీ బి-భగవతి (గృహనిర్మాణం).

"దురదృష్టం"

ఏరిండియా విమానప్రమాదంపట్ల కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి విచారం

న్యూఢిల్లీ, జన 24

"బాంబే విమానయాన శాఖ మంత్రిగా నేను ప్రమాణ స్వీకారము చేసిన కొద్ది గంటల్లోనే భారత జెట్ విమాన ప్రమాదాన్నిగురించిన ఘోరదుర్వార్త వినవలసిరావడము దురదృష్టం" అని కేంద్ర రవాణా కమ్యూనికేషన్‌లు టూరిజం శాఖమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విచారం వ్యక్తపరిచారు. బహుశాలముగా ఏరిండియా సంస్థ ప్రపంచనీయమైన సేవచేస్తూ ప్రపంచ దేశాలలో మంచిపేరు తెచ్చుకున్నదనికూడా ఆయన ప్రస్తావించారు. ఈవిమాన ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు శ్రీసంజీవరెడ్డి తమ తీవ్రసంతాపము తెలియ జరిచారు.

తాష్కెంట్ ఒప్పందానికి కొన్ని పాక్ వర్గాల ప్రాతికూల్యం

ప్రావ్దా సంపాదకీయంలో తీవ్ర విమర్శ

మాస్కో, జనవరి 24

పాకిస్తాన్‌లోని కొన్ని వర్గాలు తాష్కెంట్ శాంతి ఒప్పందాన్నివ్యతిరేకిస్తున్నవని కొందరు పాక్ రాజకీయ వేత్తలు అనవసరముగా మతము రంగునుపూసి ఈఒప్పందములో పాకిస్తాన్ ఓడిపోయిందని చిత్రిస్తున్నారని నేడు సోవియటు కమ్యూనిస్టుపార్టీ వార్తా పత్రిక ప్రావ్దా తీవ్రముగా విమర్శించింది.

భారత్ - పాక్ వివాదాలను తీవ్రతరముచేసి తమ స్వప్రయోజనాలకోసం దక్షిణ ఆసియాలో శాంతిని భగ్నము చేయాలని చూస్తున్న వ్యతిరేక శక్తులను ఈపాక్ వర్గాలు ఇలపర్చడము తప్ప మరేమీకాదని ప్రావ్దా సంపాదకీయము విమర్శించినట్టు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఉభయ దేశాల సంపద జాతీయ స్వేచ్ఛ శాంతియుత సంబంధాలవల్లనే సుదృఢం కాగలుగుతుంది. ఆ అవకాశాలు ఈ తాష్కెంటు ఒప్పందం వలన కూరుస్తూ ఉందని ప్రావ్దా పేర్కొన్నది.

భారత ప్రభుత్వము చైనీయులను బాధ పెడుతున్నదట

పెకింగ్ నుండి మరో నిరసన పత్రం

హాంగ్‌కాంగ్, జన 24

భారతదేశంలోని చైనా జాతీయులను నిర్బంధించి వారిట్ల ప్రభుత్వం అక్రమంగా ప్రవర్తిస్తున్నదని ఆరోపిస్తూ చైనా ప్రభుత్వం పెకింగ్‌లో జనవరి 12న భారత దౌత్యకార్యాలయానికి ఒక నిరసన పత్రాన్ని అందజేసిందని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

భారతదేశములోని చైనీయులను భారత ప్రభుత్వం ఇకనుండి బాధపెట్టడము వెంటనే మానేయాలని ఈ నిరసన పత్రం డిమాండ్ చేస్తున్నట్టువార్తా సంస్థ వివరించింది.

1962 అక్టోబరునాటి నుండి భారత ప్రభుత్వం వందలాది చైనీయులను నిర్బంధించి జైళ్ళల్లో, నిర్బంధ శిబిరాల్లో కష్టాలకు గురిచేస్తున్నదని ఈ పత్రం ఆరోపించింది.

సౌహార్దం సృష్టించిన తాష్కెంట్ ఒప్పందం

జమైత్ ఉలేమా సన్మాన సభలో ప్రధాని ఇందిర ఉద్ఘాటన

కొత్త ఢిల్లీ, జనవరి 24

తాష్కెంట్ ఒప్పందం భారత - పాకిస్తాన్ దేశాల మధ్య శాంతియుత సంబంధాలను పెంపొందించేందుకుదోహదం చేస్తున్నదని నేడిక్కడ ప్రసంగిస్తూ భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

ఢిల్లీలోని జమైత్ ఉలేమా సంస్థఇచ్చిన సన్మాన సభలో శ్రీమతి గాంధి ఉపన్యసిస్తూ తాష్కెంట్ ఒప్పందము వెంటనే ఉభయదేశాలమధ్య సంబంధాలను మెరుగు పర్చలేక పోవచ్చునని అయినా ఈ ఒప్పందం ఒక నూతన సౌహార్దిక వాతావరణాన్ని సృష్టించి ప్రజలకు అశాభావాన్ని కలుగజేసిందని చెప్పారు.

ఈనాటిమధ్యాహ్నం ప్రధానమంత్రిణిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రథమముగా శ్రీమతిగాంధి ఈ బహిరంగ సభలో పాల్గొన్నారు.

దేశ పరిస్థితులు

భారత దేశ పరిస్థితుల గురించి చెబుతూ మనం ఇంకా ముందుకు వెళ్ళవలసిన అవసరముందని, ఒకే చోట పడిపోతే అడక్కం అవహించగలదని ఆమె హెచ్చరించారు.

ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించడానికి అహరహ కృషి చేస్తాను. పాధ్యమైనంత మంది ప్రజలను కలుసుకుంటాను. అయితే ఒకేసారి అన్నిసమస్యలు పరిష్కారం కావడం సాధ్యం కాదు. ప్రజలు ఈనాటి క్లిష్టపరిస్థితులను ధైర్యంగాఎదుర్కొని నిలబడాలి. అప్పుడే క్రమంగా దేశీయ సమస్యలు పరిష్కృతమవగలవని శ్రీమతి గాంధి ఆశాభావాన్ని వ్యక్తపర్చారు.

తర్వాత శ్రీమతి గాంధి దేశములోని ముస్లిం ప్రజలకు ఈద్ అభినందనలు తెలిపారు-

సన్మానసభ ప్రారంభములో జమైత్ ఉలేమా ప్రెసిడెంట్ ముఫ్తీఅతీఖ్ ఉల్ హాఖు, ఢిల్లీలోని ముస్లిం ప్రజల అభినందనలను శ్రీమతి గాంధికి అందజేశారు-

ఈ సభకు ఢిల్లీ మేయర్ శ్రీ నూరుద్దీన్, మాజీ పెట్రోలియమ్ మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ కూడా హాజరైనారు.

ప్రధానమంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధి 26 జనవరి రాత్రి 8-30 గంటలకు దేశ ప్రజలను ఉద్దేశించి ఆకాశవాణి ద్వారా ప్రసంగిస్తారు.

భారత శాస్త్రజ్ఞుడు పద్మభూషణ జహాంగీర్ భాబా దుర్మరణం

మొత్తం 117 గురివృతి: రాష్ట్రపతి, ప్రధాని ఇందిర సంతాపం

న్యూఢిల్లీ, జనవరి 24

విశ్వ విఖ్యాత భారతీయ యువ అణుశక్తి శాస్త్రవేత్త పద్మభూషణ డా॥ హోమీజహాంగీర్ భాభా నేటి ఉదయము ఇటాలియన్ ఆల్ప్స్ పర్వతాలలో 16787 అడుగుల ఎత్తున సంభవించిన ఏరిండియా బోయింగ్ జెటు విమానం ప్రమాదములో దుర్మరణం చెందారు. అణుశక్తి శాఖను నిర్వహించే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తొలి సంతాప ప్రకటన చేస్తూ శ్రీ భాభామృతి తనకే "తీరని నష్టం"అని పేర్కొన్నారు.

ఈ ఉదయము సంభవించిన ఏరిండియా జెటు విమానము "శాంచన గంగ" ప్రమాదములో మొత్తం 106 గురు ప్రయాణీకులు, 11మంది వైమానికులు మరణించారు. ఈ ప్రమాదము నుండి బతికి బయటపడిన వారెవ్వరూ లేరు. బొంబాయిలో బయలు దేరిన ఈ విమానము ఢిల్లీ, పీరుటు, జెనీవా, ప్యారిస్, లండన్‌ల మీదుగా న్యూయార్కుకు వెళ్లాల్సి ఉంది. పీరుటు నుండి బయలుదేరిన పిమ్మట జనీవా చేరుకొనేముందు ప్రమాదము సంభవించింది. బొంబాయిలో 78 మంది ఈ విమానములో ఎక్కారు.

డా॥ హోమీ జె. భాభా అసలు 22వ తేదినే ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకొనికూడా ఆఖరు క్షణములో మరుసటికి వాయిదా వేసుకోడము జరిగి తీ, దానితో ప్రమాదముపాలైన ఈవిమానములోనే ఆయన ప్రయాణం చేసి దుర్మరణము పాలయ్యారు.

తన తండ్రి అంత్యక్రియల నిమిత్తం లండన్ వెళ్తున్న బొంబాయి బ్రాంచ్ సంస్థ జనరల్ మేనేజర్ పి సి ఆర్. కోట్సుకూడా ఈప్రమాదములో మరణించారు. అంతర్జాతీయ విమాన రవాణాసంస్థ సాంకేతిక సమావేశానికై జనీవా వెళ్తున్న ఏరిండియా ఆపరేషన్స్ మానేజరు మెహెరు శ్రీ జి. వి. శివస్వామి ప్యారిస్ వెళ్తున్న రైల్వేబోర్డు సీనియర్ ఆఫీసర్ శ్రీ కె. ఎస్ అయ్యర్ కూడా మరణించారు.

యీ విమానము బొంబాయినుండి ఢిల్లీ చేరినప్పుడు మరో 34 మంది ఎక్కారు. వీరిలో 11 మంది గల బెల్జియన్ సాంస్కృతిక ప్రతినిధివర్గము కూడా ఉంది. జనీవాలోని ఏరిండియా ప్రాంతీయ డైరెక్టరు జి. కెర్టోలీ (ఇటాలియన్) ఈ విమానములోనే జనీవాకు బయలుదేరాడు.

బొంబాయి సమీపాన రామకృష్ణాపురములో కేంద్ర హోంశాఖ నివాసాలయ శిక్షణ పాఠశాలలో అధ్యాపకుడుగా పనిచేస్తున్న శ్రీ పి. ఆర్. ప్రభు సోమాలియా ప్రభుత్వాహ్వానముపై అక్కడ గుమాస్తాల శిక్షణ సంస్థ ఏర్పాటుకై వెళ్లాల్సి ఉంది. జనీవాలో బొంబాయిలాగే సోమాలియా వెళ్ళదలిచిన శ్రీ ప్రభు ఈప్రమాదములో చనిపోయారు. మద్రాసులోని ప్యారీ కంపెనీ డైరెక్టర్ పి. ఎస్. ఎం. బాల్ ట్విస్ట్ కుమార్తె లండన్ వెళ్తూ ఈ ప్రమాదములో మరణించింది. ఈమె తలిదండ్రులవద్ద సెలవులు గడిపి తిరిగి చదువుల నిమిత్తము లండన్ వెళ్తున్నది. ఢిల్లీలో కుమార్తెకు విడ్కోలిచ్చి తలిదండ్రులు సాయంత్రము మద్రాసు చేరుకుని ఈ ప్రమాద వార్త వినవలసి వచ్చింది. ప్యారిస్ వెళ్తున్న మద్రాసులోని సింధ్ సంస్థకు చెందిన శ్రీ ఆర్. రామానుజంకూడా మరణించినవారిలో ఒకరు.

బ్లూరాక్షాంటెన్‌లోని ఏరిండియా కార్యాలయానికి ఈప్రయాణీకులందరి బంధువులూ గుమిగూడి ఆతురతతో దర్యాప్తులు ప్రారంభించి తమ వారి మరణ సమాచారాలువిని మూర్ఛపోతున్నారు-

కేంద్ర సహాయ మంత్రి డా॥ కె. ఎల్. రావు హేమంగా ఉన్నది లేనిదీ తలుపురు నేడు కనుగొనడం ప్రారంభించారు- నిన్నటే ఈ "శాంచనగంగ" విమానంలో డా॥ కె-ఎల్- రావు ప్రయాణంచేసి ఉన్నారు- గతరాత్రి బొంబాయి నుండి ఆయన ఢిల్లీచేరి శ్రీమతి ఇందిరాగాంధి ఇంటికివెళ్ళి సమాలోచనలలో పాల్గొన్నారు-

ప్రధాని ఇందిర, రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ సంతాపం

ప్రధాని శ్రీమతి ఇందిర తాను డాక్టరు భాభా మరణ వార్తవిని దిగ్భ్రాంతులయ్యారు. ఆయన పత్నిహాక సిబ్బంది ఆయన మరణ వార్తను నమ్మడానికి నిరాకరించారు. అణుశక్తిశాఖ సంయుక్త కార్యదర్శి ఎన్.ఎన్. శివ డా॥ భాభా మరణవార్త వినగానే మూర్ఛిల్లారు.

భారత అణుశక్తి కమిషన్ అధ్యక్షుడు డా॥ హోమీజహాంగీర్ భాభాకు 1954లో పద్మభూషణ బిరుదం ప్రసాదించారు. భారతదేశం అణుశక్తి వ్యవహారాలకు తీర్చిదిద్దుతున్న యువ శాస్త్రవేత్త అయిన ప్రత్యేకంగా ఆయన కాస్మిక్ రేడియేషన్ రంగాల్లో పరిశోధనలు జరిపి ప్రపంచ శాస్త్రజ్ఞులందరి మన్ననలు పొందారు. 81వయేటనే ఆయన రిటన్ రాయల్ సొసైటీకి ఎన్నికై గణుతి కాంచారు. 1955లో డా॥భాభా జెనీవాలో అణుశక్తి పర్యవేక్షణ "శాంతి అణుశక్తి" అను అంశంపై జెనీవాలో జరిగిన అంతర్జాతీయశాస్త్ర గోష్ఠికి అధ్యక్షత వహించారు.

తొలుత సంగీతవేత్త కావాలనుకున్న డా॥భాభా అభిమానగళసంగీతం. ఆయన మంచి చిత్రకారుడు కూడా. భారత తొలి అణుశక్తి రియాక్టర్ "అప్సర"ను ఆయనే రూపొందించారు.

డా॥ భాభా 1909 అక్టోబరు 30 న బొంబాయిలో ఒక వ్యాయవాదికి జన్మించారు. కేంబ్రిడ్జిలో ఉన్నత విద్యాభ్యాసం కావించి కొంతకాలం యుద్ధంతర్వాత తిరిగివచ్చి బెంగుళూరులోని శాస్త్రసంస్థలో రీసర్చ్ గావించారు. 1945లో ఆయన కాస్మిక్ కిరణ పరిశోధనాసంస్థలోచేరి దాని అభ్యున్నతికి కారకులయ్యారు-అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వాడాలనే లక్ష్యం కలిగిన శాస్త్రవేత్త డా॥భాభా. స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి తన మంత్రివర్గంలో అణుశక్తి శాఖమంత్రిగా ఉండాల్సిందిగా ఆహ్వానించినా కాదని అణుశక్తి సంస్థ అధ్యక్షుడుగానే ఉండిపోయారు-1968లోఆయన న్యూయార్కులోని సైన్స్ అకాడమీ గౌరవశిక్షత సభ్యత్వం పొందారు.

ఇండో-పాక్ సర్వసేనానుల ఒప్పందం

ఐదురోజుల్లో సంఘర్షణలన్నింటి నిలుపుదల, 21 దినాల్లో రక్షణ నిర్మాణాలు తొలగింపు

న్యూఢిల్లీ, జన 24

తాష్కెంట్ ఒప్పందాన్ని అనుసరించి ఐదు దినాల్లోపల ఇండియా-పాకిస్తాన్ దళాల మధ్య సంఘర్షణల విరమణకు ఆక్రమిక ప్రయత్నాల్లోని రక్షణ నిర్మాణాలను 21 దినాల్లోపల తొలగించివేసేందుకు, ఫిబ్రవరి 25లోగా పూర్తిగా సేనల ఉపసంహరణకు భారత సరఫరాసేనాని జనరల్ కె.ఎన్. చౌదరి, పాకిస్తాన్ సరఫరాసేనాని జనరల్ మూసాల మధ్య ఒప్పందం కుదిరింది.

ఈ జనరళ్ళ ఒప్పందం రేపటి నుండే అమల్లోకి వస్తుంది.

మైదాన ప్రాంతంలో ఉభయ సేనల మధ్య సంఘర్షణల విరమణ కార్యక్రమము వాస్తవాధీన రేఖనుండి వెయ్యి గజాలు ఉపసంహరణతో ప్రారంభమౌతుంది కొండ ప్రదేశాల్లో మాత్రము ఉభయ సేనలూ మరీ దగ్గర ఉన్నచోట్ల తప్ప మిగిలిన చోట్ల తమ స్థావరాల్లో ఉంటారు. స్థానిక కమాండర్లు ఆ చోట్ల ఉపసంహరణకు నిర్ణయిస్తారు. వాస్తవాధీనరేఖకు 10 వేల మీటర్ల ప్రదేశంలోపల కాల్పులు గాని, విమానాలు ఎగురడంగాని జరపరాదన్న నిషేధాలు ఈ జనరళ్ళ ఒప్పందం ప్రకారం వర్తిస్తాయి. రక్షణ నిర్మాణాలు తొలగిస్తూ సేనల ఉపసంహరణలు సాగించబడుతాయి.

అవసరమైతే ఉభయ సర్వసేనానులూ సమావేశమై ఒప్పందం అమలు అంశాలు పరిశీలిస్తారు.

గుజరాత్‌లో ప్రప్రథమ నేత్రనిక్షేపం

అహమ్మదాబాదు, జనవరి 24

ఉన్నత ప్రమాణాలుగల నేత్రనిక్షేప శాస్త్రశాఖాన్ని ఇప్పటి నెలకొల్పటానికి సన్నాహాలు జరుగుతున్నాయని విశ్వసనీయంగా తెలుస్తున్నది. గుజరాత్ రాష్ట్రానికంతటికి ఇది మొట్టమొదటిది.

గత కొంతకాలంగా ఇప్పటున్న గవర్నమెంటు హాస్పిటల్ నేత్రదానాన్ని స్వీకరిస్తున్నది. కాని వీటిని భద్రపరచే విషయంలో అధికారులు చెప్పదానికి స్థలాలేకనుకాల్పివాచ్చింది ఇందుకయి ఒక ప్రత్యేకవిభాగాన్ని నెలకొల్పటంతప్ప మరి గత్యంతరములేదు. అందుకే యు.ఎస్.ఐ.ఏ ఇయస్, ప్రపంచ ఆరోగ్య వ్యవస్థలవారి సహకారముతో నేత్రనిక్షేపాన్ని నెలకొల్పటానికి నిర్ణయం జరిగింది.

(యు పి.ఎస్)

అహమదాబాద్-గ్వాలియరులకు శ్రీ శాస్త్రి చితాభస్మం

అహమదాబాదు, జనవరి 24

గుజరాత్ ప్రభుత్వసంచాయతీశాఖ మంత్రి శ్రీ పర్షూభాయిషా, శ్రీ లాల్ బహద్దర్ చితాభస్మ పాత్రను నేడిచటికి తీసుకొనివచ్చారు.

విమానాశ్రయంలో ఈ పాత్రను

(చివరి పేజీ చూడుడు)

నగరంలో అణుశక్తి పరికరాల కర్మాగారం

డా॥భాభా ఎంపిక చేసిన వెయ్యి ఎకరాల స్థలం ఉచితంగా ఇచ్చేందుకు రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, జన 24

నగరంలో అణుశక్తి పరికరాల కర్మాగారమూ దానిఅనుబంధ యూనిట్ల స్థాపననిమిత్తం 0 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటయ్యే వ్యవస్థకయి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెయ్యి ఎకరాల స్థలాన్ని ఉచితముగా ఇవ్వడానికి నిర్ణయించింది.

నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈనిర్ణయం గైకొనబడింది. నగర సమీపంలో ఉచితముగా ఇవ్వబడే ఈవెయ్యి ఎకరాల స్థలము మీద పట్టణంలో వసూలుచేసే పన్నులు కూడా వసూలుచేయబడవు.

కిందటి మాసంలో భారత అణుశక్తి కమిషన్ అధ్యక్షుడుగానగరానికి విచ్చేసిన డా॥ హెచ్. జె. భాభా ఈ స్థలాన్ని యెంపిక చేసిఉన్నారు.

గుంటకల్ కాలువ

తుంగభద్ర ఎగువకాలువ పథకంలో భాగమైన గుంటకల్ కాలువ పనిని చేపట్టాలని కూడా నిన్న ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి నిర్ణయించింది. అనావృష్టి పరిస్థితుల్ని ఎదుర్కొడానికిగాను చేపట్టబడుతున్న ఈ పథకముతోపాటు గుంటూరుకాలువ పథకంకూడా నిర్ధారించబడింది. గుంటకల్ కాలువ పని కై రు. 10 లక్షలు, గుంటూరు కాలువ పని కై రు. 5లక్షలు నిన్నటి సమావేశములో రాష్ట్ర మంత్రివర్గం మంజూరు చేసింది.

భారతీయ భాషలన్నింటికీ రోమన్‌లిపి వాడకం

రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంతాను పిళ్ళై ప్రతిపాదన

హైదరాబాద్, జన 24

అన్ని భారతీయ భాషలకు ఏకలిపిగా రోమన్ లిపిని వాడుక చేయడము మంచిదని రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్ళై నేడు తెలిపారు. తాను రోమన్ లిపినే అభిమానిస్తానని ఏకలిపి వాడకం సాధ్యపడకపోతే దేవనాగరి లిపిని వాడడం కూడా అసాధ్యమేకాగలదనీ గవర్నర్ అన్నారు.

ఆంధ్ర విశ్వకళాపరిషత్ నిర్వహించిన శతాబ్దికల పోటీలో బహుమతులు పొందిన వారికి ఈ సాయంత్రం వై. ఎం.సి.ఏలో జరిగినసభలో బహుమతులు అందజేయబడ్డాయి-

కేంద్ర ఇంగ్లీషు ఇన్‌స్టిట్యూట్ డైరెక్టరు ప్రొ॥ వి. కె. గోకక్ అధ్యక్షత వహించారు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు స్వాగతోపన్యాసమిచ్చారు.

అలహాబాద్ వద్ద శ్రీమతి లలితాశాస్త్రికి భూమిఇచ్చే ఏర్పాటు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

లక్నో, జన 24

అలహాబాద్ వద్ద ఒక చిన్న భూఖండాన్ని శ్రీమతి లలితాశాస్త్రికి బహూకరించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత స్థాయి చర్చల్లో ఈ నిర్ణయం తీసుకోబడింది. శ్రీమతి లలితాశాస్త్రికి ఇవ్వబడే భూఖండంపై స్పష్టీకరణ త్వరలో తెలుస్తారు.

ప్రధానిగా మరణించిన శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి దేశంలో ఎక్కడా సొంత ఇల్లులేదు. అలహాబాదులో వారు అద్దెకు ఉంటున్న ఇల్లు ఆయన ఢిల్లీ వెళ్ళిన తర్వాత ఖాళీ చేయబడింది.

బొడ్డెమ్మచెరువు మరమ్మతును ప్రభుత్వం చేపట్టాలి

12 వందల ఎకరాలభూమి సాగుబడి అయ్యే అవకాశం

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, జనవరి 24

నిజామాబాద్ జిల్లాలోఉన్న కరీంనగర్ రెవెన్యూడివిజన్ పెనుకబడ్డప్రాంతంగా ఆలేరువు గండిపడి నిరుపయోగమైనది. ఇక్కడ బొడ్డెమ్మచెరువు అను ఒక పాతకాలమునాటి చెరువు వుంది. ఆచెరువుపై ప్రభుత్వం సర్వేచేసి ఎస్టిమేట్ కూడా చేసి రెండు మూడుసార్లు టెండరు పెట్టినది. చెరువుమరమ్మతుకు ఇంతవరకు ఎవ్వరు టెండరుపెట్టినట్లు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నది. ఇట్టి చెరువుద్వారా దాదాపు 12 వందల ఎకరాల తరి సాగుదలకింద్రికి రాగలదని అంచనా. ప్రభుత్వమే వ్యయముగా ఈ పనిని చేపట్టి చెరువు మరమ్మతుచేయించవలయ నని ఈప్రాంతపు ప్రగామూల ప్రజలు కోరుతున్నారు.

లాల్ బహద్దర్ చితాభస్మ పాత్ర

హైదరాబాదుకు తీసుకొనిరాక

హైదరాబాదు, జన 24

ఆంధ్రప్రదేశ్‌లోని పవిత్ర నదులగు గంగా గోదావరులలో విజయవాడ రాజమండ్రివద్ద నిమజ్జీకరించుటకు నేడు ఢిల్లీనుండి విమానంలో స్వర్గీయ లాల్ బహద్దుర్ శాస్త్రి చితాభస్మాన్ని ఇచ్చటికి తీసుకొనివచ్చారు.

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఢిల్లీనుండి చితాభస్మపాత్రను నేడుతెచ్చారు. శేగంపేట విమానాశ్రయంలో విమానము దిగగానే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చితాభస్మపాత్రను అందుకున్నారు. తర్వాత ఆపాత్ర పైనిక శకటంలో పబ్లిక్ గార్డెన్స్‌లోని అజాతశత్రు విగ్రహానికి ప్రజలదర్శనార్థం చేర్చబడినది.

నగర ఆర్థికసంస్థ పరిశీలనా రిపోర్టులు

హైదరాబాదు, జన 24

"కొత్త గూడెం నగరాభివృద్ధి పరిసరగ్రామాలపై దీని ప్రభావం" అన్న విషయంపై పరిశీలనలు జరుపుమని ప్రణాళికా సంఘ పరిశోధనాశాఖ, నగరంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థను కోరింది.

పరిశీలన చాలవరకూ ముగిసింది. రిపోర్టు నాలుగు లేక ఐదు మాసాలలో సిద్ధమవుతుంది.

ఆంధ్ర గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ నాయకత్వాభివృద్ధి పరిణామంపై ఈ ఆర్థికసంస్థ పరిశీలన జరుపాలని యోచిస్తున్నది. ఈ పరిశీలన యునెస్కోసహకారంతో జరుగుతుంది.

నగరంలోని మూడవ తరగతి ఉద్యోగుల ఆర్థికసాంఘిక పరిస్థితులపై జరిపిన సర్వే పూర్తయి, ముద్రణకు సిద్ధంగా వున్నది.

పిల్లల నడవడికను చక్కదిద్దుటకు సూచనలు

స్టేటు బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ వొకేషనల్ గైడెన్సు యిటయినింగ్ సంస్థ సహాయం

హైదరాబాదు, జన 24

చెప్పినమాట, సరిగా చదవక తలిదండ్రులను ఇబ్బందిపెట్టే పిల్లలను బాగుచేయుటకు స్టేట్ బ్యూరో ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ వొకేషనల్ గైడెన్సు వారు తోడ్పడతారు.

ఈ విషయాన్ని ఈ సంస్థ డైరెక్టరు అబ్దుల్ ఖుద్దూస్ వెల్లడించారు. ఇప్పటికప్పుడే ఇటువంటి పిల్లలను ఇరవయి మందివరకూ వీరు పరిశీలించి తమ సూచనలిచ్చినట్లు కూడా ఖుద్దూస్ చెప్పారు.

తలిదండ్రులు రిపోర్టు చేయగానే, సంస్థ నిపుణులవచ్చి, పిల్లల మనస్తత్వాన్ని పరిశీలించి, వారిని బాగుచేయుటకు తగిన సలహాలను ఇస్తారు.

చాంద్ర విశ్వావసు సం॥ మాఘ శుద్ధ చవితి

పూర్తి తిథి ఉ 10-33

సావ 6-43 మొ: 7-31 వరకు

(శాలివాహనశకము: 5-11-1887)

25-1-1966 మంగళవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

25 జనవరి 1966 మంగళవారం

నూతన మంత్రివర్గము-1

—(o)—

శ్రీమతి ఇందిరా గాంధి రెండు నూర్ల ఓట్ల మెజారిటీతో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి యెన్నికయయిన తరువాత మంత్రివర్గ నిర్మాణమును గూర్చి సహచరులతో సంప్రదింపులు జరిపిన పిమ్మట యే ర్పాటు చేసిన మంత్రివర్గము ప్రమాణ స్వీకారము కావించినది. తత్సంబంధమైన వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. శ్రీమతి ఇందిరా గాంధి యీ మంత్రివర్గ నిర్మాణములో కొన్ని చిక్కులను యెదుర్కొనవలసి వచ్చినదని పత్రికా వార్తలు తెలుపుచున్నవి. కావునను నే కాబోలు తుది క్షణమువరకు వివరాలు ప్రకటితము కాలేదు. అంతేగాక గడచిన వారాలు గయిదు రోజులలో సుదీర్ఘమైన సంప్రదింపులను గూడ ఆమె జరుపవలసి వచ్చినది.

మంత్రివర్గములో కొత్త వారికి స్థానము యీయవలెనని శ్రీమతి ఇందిరా గాంధి సంకల్పించినది. బహుశః యీ సంకల్పమే కొన్ని సమస్యలను ఉత్పన్నము కావించి యుండవచ్చును. కేంద్ర మంత్రివర్గములో అన్ని భాషా ప్రాంతాలకు సముచితమైన ప్రాతినిధ్యము వుండవలెనని అభిప్రాయ పడినారు. శ్రీ నిజలింగప్ప చేసిన ఒక ప్రకటనలో మైసూరు రాష్ట్రానికి ప్రాతినిధ్యము కావలెనని కోరియుండుట యిందుకు ఒక నిదర్శనము. ఇటువంటి ఒత్తిడులు శ్రీమతి ఇందిరా గాంధీ మీద యితర వర్గాలు గూడ తీసుకొని వచ్చి యుండవచ్చునని మనము భావించవచ్చును. ఈ సమస్యలను పరిష్కరించుకొని యీ ఒత్తిడులను పరిశీలించి ఆమె ప్రస్తుత మంత్రివర్గమును యేర్పాటు కావించినది. కావుననే పూర్వము ఉన్నవారు కొందరు నిష్క్రమించుట, కొత్త వారు కొందరు ప్రవేశించుట జరిగినది. శ్రీ మహవీర్ త్యాగి రాజీనామా, శ్రీ అమహద్ మొహియుద్దీన్ మరణము ఫలితముగా కలిగిన ఖాళీలను భర్తీచేయవలసిన అవసరము మంత్రివర్గ నిర్మాణములో ఆమెకు కొంత ప్రయోజనకరముగా పరిణమించినది.

1966 వ సంవత్సరము రాజకీయముగా చాల ప్రాధాన్యము కలిగిన సంవత్సరము. స్వర్గీయ లాల్ బహద్దుర్ శాస్త్రి వివిధ దేశాలతో స్నేహ సంబంధాల యేర్పాటుకొరకు ప్రారంభించిన కృషిని శ్రీమతి ఇందిరా గాంధి కొనసాగించవలసి యుండును. కామన్వెల్త్ ఒడంబడిక అమలును దేశ ప్రయోజనాలకు అనుగుణముగా చేయవలసిన బాధ్యత శ్రీమతి ఇందిరాగాంధికి సంక్రమించినది. అవకాశము దొరికినచో వెన్నులో పొడుచుటకు సిద్ధముగానున్న చైనా కుట్రలను గూర్చి నిరంతర అప్రమత్తత అవసరమయియున్నది. ఆహారము, దేశ రక్షణ మనకు యింకను చాలకాము ముఖ్యాతిముఖ్యమయిన సమస్యలుగా నుండగలవు. వీనికి తోడుగా కేంద్ర స్థాయిలోను, రాష్ట్రాల స్థాయిలోను సాధారణ యెన్నికలకొరకు కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించవలసిన క్లిష్ట బాధ్యతను శ్రీమతి ఇందిరా గాంధి నిర్వహించవలసి యుండును. కాంగ్రెసులోని విభిన్న వర్గాలు, విభిన్న దృక్పథాలు ఆమెకు సుపరిచితమయి యున్నవి. దేశ ప్రయోజనాలకు అనుగుణముగా వీని సమన్వయము జరుగవలసి యుండును. కేంద్ర మంత్రివర్గ విధానాలను సాధారణ యెన్నికలలో ప్రతిపక్షాలు ప్రజల దృష్టికి తీసుకొని రాగలవు. ప్రతి పక్షాల విమర్శలను తట్టుకొని ప్రజల విశ్వాసమును చూరగొనునట్లుగా ప్రభుత్వ విధానాలను రూపొందించవలసిన బాధ్యత ప్రస్తుత మంత్రివర్గము మీద నున్నది. ఈ సమస్యలన్నింటిని దృష్టిలో నుంచుకొని ప్రస్తుత మంత్రివర్గమును శ్రీమతి ఇందిరా గాంధి యేర్పాటు చేసినదని చెప్పవచ్చును.

స్వర్గీయ లాల్ బహదూర్ అస్థికల రైలుబండి

అలహాబాదుకు ప్రయాణం

న్యూఢిల్లీ, జన 24

కీ॥శే॥ లాల్ బహద్దుర్ శాస్త్రి అస్థికలను తీసుకొని న్యూఢిల్లీ స్టేషన్ నుండి రైలుబండి నేటి ఉదయం పదిగంటలకు అలహాబాద్‌కు బయలు దేరింది. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ హోంమంత్రి నందా యితర క్యాబినెట్ మంత్రులు ఈ అస్థికల రైలు బయలుదేరేవరకు ఉండి తమ శ్రద్ధాంజలిని సమర్పించారు

నేటి వేకువజామునుండే రాజధాని పౌరులు జనవరి 10 యింటినుండి న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ వరకు రోడ్డు కిరువైపులా నిలబడి శ్రీ శాస్త్రి అస్థికలను ఉంచిన శాలు పాత్రను తీసుకొని వెళ్ళుతుంటే శ్రద్ధాంజలి ఘటించారు.

అలహాబాద్‌లో రేపు వీరి అస్థికల నిమజ్జన జరుగుతుంది. అదేవిధంగా కాశీలోనూ వీరి అస్థికలు నిమజ్జీకరింపబడుతవి.

లఘుపరిశ్రమలకూ- పెద్ద పరిశ్రమలకూ మధ్య సమన్వయం

ఉండటం అవసరమని ప్రొడక్టివిటీ కౌన్సిలు ప్రతినిధి వర్గ సూచన

హైదరాబాదు, జనవరి 24

ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న తరహా పరిశ్రమలన్నీ తమఉత్పత్తులమ అమ్ముకొనుటకు తగిన ఏర్పాట్లను చేసుకొనవలసివస్తున్నది. ఇతర రాష్ట్రాలలోని చిన్నతరహాపరిశ్రమలు మన పరిశ్రమల పరిశ్రమ పెద్దపరిశ్రమలకు అవసరమైన వస్తువులను తయారుచేస్తూవుండటంచేత మార్కెట్లు వెదుక్కొనే అవస్థలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ ప్రతినిధివర్గం దేశంలోని పలు చిన్నతరహా పరిశ్రమల కేంద్రాలలో పంచరించి అవి పనిచేస్తున్న తీరును పరిశీలించింది.

పెద్దతరహా పరిశ్రమలకు అవసరమైన వస్తువులను చిన్న తరహా పరిశ్రమలు తయారు చేయటంవల్ల చిన్నతరహా పరిశ్రమలకు మార్కెట్లు వెదికే బాధ వుండదని పట్టంపొందే అవకాశాలుకూడా వుండవని ఈ ప్రతినిధివర్గం సూచించింది.

మచ్చాసులోని చిన్న పరిశ్రమలు సరిగ్గా ఇదేపద్ధతిపైన నడుస్తున్నాయి. పెద్ద లఘుపరిశ్రమల యజమానులు సమన్వయంచేసుకొని ఉత్పత్తులు కొనసాగిస్తుండటాన్ని చూసి ప్రతినిధి వర్గం ఎంతో సంతృప్తి పడింది.

మన రాష్ట్రములోని పారిశ్రామిక వాడలలో ఇంజినీరింగు రిపేర్లకు తగిన అవకాశాలు లేవు; అవసరమైతే రిపేరు చేసే మెకానిక్‌లను బొంబాయినుండో మద్రాసునుండో పిలిపించవలసిన వస్తున్నది. వారుకోరినంత అధిక మొత్తాన్ని ఛార్జీల క్రింద చెల్లించవలసివస్తున్నది. ఈ అవరోధాన్ని తొలగించుటకు వీలుగా పారిశ్రామికవాడలలోనూ లఘుపరిశ్రమలకు అందుబాటులోనూ ఉండేట్లు రిపేరు సౌకర్యాలను ప్రభుత్వం కలుగచేయటం అవసరమని ప్రతినిధివర్గం సూచించింది.

పారిశ్రామిక ముడిసరుకులను సక్రమంగా సరఫరాచేయకపోతే లఘుపరిశ్రమలు దెబ్బతినేఅవకాశమున్నట్లు కూడాతమ ప్రతినిధివర్గం హెచ్చరించింది.

అదిమజాతుల, కులసంస్థల ప్రతినిధులు సమావేశం

హైదరాబాదు, జన 24

అదివాసులు, అదిమజాతుల సంస్థ, దానిసోదర సంస్థల ప్రతినిధుల సమావేశం మొన్న జరిగినది. ఈ సమావేశానికి సాంఘిక సంక్షేమమంత్రి శ్రీమతి సదాలక్ష్మి అధ్యక్షత వహించారు. మాలకులస్తులను షెడ్యూలు కులాలుగానే పరిగణించాలని సమావేశము అభిప్రాయపడింది.

బొంబాయి సమీపంలో గూడ్సురైలు ప్రమాదం

ఇరువురి మరణం ఇద్దరికి తీవ్ర గాయాలు

బొంబాయి, జన 24

గూడ్సు రైళ్ళు ఢీకొనటంచేత బొంబాయిసమీపంలో ఇద్దరు మరణించారు. ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

బొంబాయివెళ్ళే గూడ్సురైలు కుర్లాయార్డులో ఉన్న మరొకగూడ్సు రైలును ఢీకొన్నది. యిందువల్ల ముందురైలుకు సంబంధించిన ఒక బ్రేక్ వాన్, ఐదుబాగనులు పట్టాలు తప్పాయి. వెనుకరైలు ఇంజను ఎనిమిది బాగనుల పట్టాలు తప్పాయి.

వెనుక రైలుఇంజను డ్రయివరూ, ముందురైలుగార్డు వెంటనే మరణించారు. వెనుక రైలుఇంజనులోని అసిస్టెంట్ డ్రయివరూ, ముందు రైలుకున్న బ్రేక్ వాన్‌లోవున్న ఒక వ్యక్తికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఈ సంఘటన నేటి ఉదయం 5.50 గంటలకు జరిగింది.

దీనివల్ల రైళ్ళ రాకపోకలకు అంతరాయం గలుగలేదని అధికారి ప్రతినిధి చెప్పారు.

మరణించినవారి కుటుంబాలకు 500 రూపాయల చొప్పున, గాయపడినవారికి ఒక్కొక్కరికి 200 రూపాయల చొప్పున పెంటల్ రైల్వే పరిహారం చెల్లించింది.

మంత్రివర్గంలో చేరుటకు శ్రీ జగజీవన్‌రాం సమ్మతి

హైదరాబాదు, జనవరి 24

శ్రీజగజీవన్‌రాం క్యాబినెట్ మంత్రిగా మంత్రివర్గములో చేరారు. వీరికి కార్మిక-ఉపాధి-శాఖలు కేటాయించారు.

క్యాబినెట్‌లో రెండవ మంత్రిగా శ్రీగుల్జారీలాల్ నందా ఉంటారు. మిగిలిన మంత్రులందరూ క్యాబినెట్ హోదా వారిపేర్లు అతరానుగత క్రమం వుంటాయని తెలుస్తున్నది.

శ్రీజగజీవన్‌రాంకూడా మధ్యాహ్నం 2-15 గంటలకు ప్రమాణస్వీకారము చేస్తారు.

సుఖాడియాకు కాంగ్రెస్ కార్యదర్శి పదవి

కామరాజు ఆహ్వానం

జైపూర్, జన 24

అఖిల భారత కాంగ్రెసు కమిటీ కార్యదర్శిత్వాన్ని స్వీకరించమని తమను కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ ఆహ్వానించారని ఢిల్లీనుండి నేడు తిరిగివచ్చిన రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా తన మంత్రిమండలి సహచరులకు గవర్నరు డాక్టర్ సంపూర్ణానందకు తెలిపారు.

సుఖాడియా కామరాజ్ ఆహ్వానాన్ని అంగీకరించారు. జైపూర్‌లో కాంగ్రెసు మహాసభలు జరిగినతర్వాత శ్రీ సుఖాడియా ఈ కొత్త ఉద్యోగాన్ని స్వీకరిస్తారు.

రచయితలకు సాహిత్య ఎకాడమీ బహుమతి ప్రదానము

ఆంధ్రసారస్వత పరిషత్తువారిలో జనవరి 9వతేదీన సభఏర్పాటు

హైదరాబాదు, జన 24

శ్రీమతి భానుమతిరామకృష్ణ, శ్రీమతి ముప్పాళ్ళ రంగనాయకమ్మ, డాక్టర్ సి. నారాయణరెడ్డి వీరు ముగ్గురూ తెలుగుసాహిత్యానికి చేసిన సేవకు రాష్ట్రసాహిత్య ఎకాడమీ వారు బహుమతులిస్తారు. ఈ సందర్భములో ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో జనవరి 29వ తేదీ సాయంత్రము ఆరుగంటలకు సభజరుగుతుంది.

"బహదూర్ షా జాఫర్" అన్న నాటకాన్ని వ్రాసినందుకు రచయిత మంజు శ్యామర్ ఎదుల్లాపీకి కూడా సాహిత్యఎకాడమీబహుమతి ఈ సభలో ఇవ్వబడుతుంది.

ప్రముఖ హిందీరచయిత శ్రీ రమేష్ బౌదరికి, శ్రీమతి గుడిపూడి ఇందుమతీదేవికి బహుమతులిస్తారు.

కీ॥శే॥ వేదం వేంకటరాయశాస్త్రిగారి జన్మదినోత్సవాన్ని జరుపుటకు, పరిషత్ హాలులో జనవరి 30వ తేదీ సాయంత్రం జరుగంటలకు సభ జరుగుతుంది.

వచ్చే సంవత్సరంలో 338.60 కోట్ల డాలర్ల అమెరికా ఆర్థిక సహాయం

అమెరికన్ కాంగ్రెసుకు అధ్యక్షుడు జాన్సన్ సూచన

వాషింగ్టన్, జన 24

వచ్చే సంవత్సరకాలంలో కమ్యూనిస్టేతర దేశాలకు ఆర్థిక, సైనిక సహాయ కార్యక్రమాలకు 338.60 కోట్ల డాలర్లు కేటాయించుమని అమెరికా అధ్యక్షులు కాంగ్రెసును కోరారు.

అంతర్జాతీయ సహాయకసంస్థ నిధులనుండే ఇంతవరకూ వియత్నాంకు సహాయం అందించబడేది. కాని ఈసంవత్సరం ఇందులో మార్పు జరిగింది. ఇకనుండి వియత్నాంకు ఆర్థికసహాయము అమెరికా రక్షణ బడ్జెట్ నిధుల నుండి ఇవ్వబడుతుంది.

ఈసహాయనిధిలో మూడింట రెండు వంతులను భారత దేశం, పాకిస్తాన్, టర్కీ, దక్షిణకొరియా, చిలీ, చిలీ, కొలంబియా, నైజీరియా, ట్యునీషియాలకే ఇస్తారు

సహాయ కార్యక్రమ ప్రభావాన్ని అధికం చేయుటకు వీలుగా సహాయకాలం సంవత్సరంనుండి ఐదు సంవత్సరాలకు పొడిగించటం మంచిదని అధ్యక్షులు జాన్సన్ సూచించారు.

ఫిబ్రవరి 9న రాష్ట్రఉద్యోగుల నిరసన దినం

సంయుక్త కార్యాచరణ సంఘ ప్రకటన

హైదరాబాదు, జనవరి 24

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులు ఫిబ్రవరి తొమ్మిదవ తేదీన నిరసన దినాన్ని జరుపుటకు నిశ్చయించారు.

పొరుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇస్తున్న ప్రమాణంలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం ఇవ్వాలని, హైదరాబాదు నగరంలోని ఉద్యోగులకు ప్రత్యేక సిటీ ఎలవెన్సును ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు.

స్టేట్ టీచర్సు యూనియన్, ఆంధ్రప్రదేశ్ యన్. జి. వోల్ ఆఫీసెస్ వర్కర్స్ తరగతి ఉద్యోగుల సంఘం, ఆంధ్రప్రదేశ్ స్టేటు టీచర్సు యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఎలిమెంటరీ టీచర్సు ఫెడరేషన్, తెలంగాణా ఎయిడెడ్ మరియు ప్రైవేటు స్కూలు టీచర్సు గిల్డు సంస్థల సంయుక్త కార్యాచరణ సంఘం ఫిబ్రవరి 9 వ తేదీన నిరసనదినం జరుపాలని ప్రకటించింది.

ఫిబ్రవరి 25 వ తేదీలోపలపైన ప్రకటించిన కోర్కెలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించకపోయిన మార్చి మొదటి వారంలో పని విరమించే ఉద్యమానికి పూనుకోకతప్పదని సంయుక్త కార్యాచరణ సంఘం ప్రకటించింది.

రేడియో-సమాచార శాఖా మంత్రిణి శ్రీమతి నందినీ శతపథి

కొత్తఢిల్లీ, జనవరి 24

రేడియో సమాచార మంత్రిగా నియమితులైన శ్రీమతి నందినీ శతపథి వయస్సు 35 సంవత్సరాలు. వీరు ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారు ఎం. ఏ. వరకూ చదివారు. వీరు ఒరియాలో ప్రజానీక కథలూ, వ్యాసాలు పత్రికల్లో వచ్చాయి. వీరు రాజకీయ కార్యకర్త; సంఘసేవిక కూడానూ ఒరియా విద్యార్థిని సంఘానికి ఒరియా మహిళా సహాయక కమిటీకికొంతకాలం కార్యదర్శిగా పనిచేశారు. ఒరిస్సారాష్ట్ర మహిళా విద్యా సంస్థలో సభ్యులుగావున్నారు 1960 లో రాష్ట్ర కాంగ్రెసు మహిళా విభాగానికి కన్వీనరుగా ఎన్నికైనారు.

వీరు 1962 లో రాజ్యసభకు ఎన్నికైనారు. లోగడవారికి కమ్యూనిస్టు పార్టీతో సంబంధం ఉండేది.

పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టులలో అంతఃకలహాలు

కలకత్తా, జన 24

వామపక్ష కమ్యూనిస్టు నాయకులయిన శ్రీ జ్యోతి బాసు, సంబూరిగ్రి పాద్‌లపై పశ్చిమ బెంగాల్ వర్గాలలో అవిశ్వాసం ప్రబలింది. పార్టీ అధర్మ సిద్ధాంతాలనుండి వైదొలగినా దాంగే అతని అనుచరుల అడుగుజాడలను వెదుక్కుంటున్నారని ఆరోపిస్తూ అంతర్గతవిప్లవ వర్గాలలో తీవ్రంగా విమర్శిస్తున్నారు.

శ్రీ ప్రమోదదాసు గుప్త నాయకత్వాన పశ్చిమబెంగాల్‌లో వామపక్ష కమ్యూనిస్టులకు చెందిన అతివాదవిప్లవ దళం వారు, (విప్లవ శంఖారావాన్ని పూరించడానికి చక్కటి అవకాశము దొరికినప్పుడు) శ్రీ బాసు, శ్రీసంబూరిపాద్‌లు విప్లవాన్ని కూలదోశారన్న ఆరోపణతో వెలివేయ సంకల్పించినట్లు తెలుస్తున్నది. పైనా ఢిల్లీయా ప్రతుకు ఉపక్రమించిన సమయంలో శ్రీ జ్యోతి బాసును మరికొందరు (పెకింగును సమర్థించే) వామపక్ష కమ్యూనిస్టులను, బహిరంగంగా పైనాను సమర్థించిందుకు గాను దేశరక్షణ నిబంధనలకింద అరెస్టు చేయటం జరిగింది.

జైలునుంచి బయటకు రాగానే శ్రీ బాసు మధ్యమమైన విధానాన్ని అనుసరించ సాగాడు. కారణంగా స్థానభ్రష్టతం పొందే సూచనలు కన్పించాయి. వెంటనే ఆయన తన పరువు ప్రతిష్ఠలను నిలుపుకొనటం కోసం అతివాద నాయకత్వాన్ని చేపట్టడం కోసం వామపక్షాన్ని బలపరచ సాగాడు. అయితేవామపక్ష వారి లోని అతి తీవ్రవాదులు ఆయన్ను అయ నచర్యలిని అనుమానించ సాగారు. ప్రస్తుతం ఆయన్ను శ్రీ సంబూరిపాద్‌తో చేరి విప్లవవాదానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాడంటూ బహిరంగం దుమ్మెత్తి పోస్తున్నారు. (యు.పి.ఎస్)

కవి సమ్మేళనంతో రిపబ్లిక్ దినోత్సవాల ప్రారంభం

కొత్తఢిల్లీ, జన 24

రిపబ్లిక్ దినోత్సవాలు నిన్న కవి సమ్మేళనముతో ప్రారంభమైనాయి. ఎర్రకోట మైదానములో జరిగిన సమ్మేళనానికి 25వేల మంది వచ్చారు. సమ్మేళనము ఉదేళ తెల్లవారు ఝామున 2-30 గంటల వరకూ జరిగింది.

ప్రఖ్యాత హిందీకవి శ్రీరాంధారీ సింహ్లా దినకర్ సమ్మేళనానికి అధ్యక్షత వహించారు. దేశము నలుమూలలనుండి వచ్చిన 89 మంది కవులు పాల్గొన్నారు.

ఎయిర్ ఇండియా బోయింగ్ విమానానికి ప్రమాదం

మౌంటుబ్లాంకు శిఖర ప్రాంతంలో కూలినట్టు స్విస్ వార్తాసంస్థ కథనం

జనీవా, జనవరి 24

ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 707 జెట్ విమానము ఆల్పస్ పర్వతాలలోని మౌంట్‌బ్లాంకు శిఖర ప్రాంతములో కూలిపోయిందని స్విస్ వార్తాసంస్థ ప్రకటించినవార్త బల్లెలియ వచ్చింది.

ఈసంస్థ వార్త ప్రకారము, కూలిపోయిన విమానములో 118 మంది ఉన్నారు. ఈ విమానము బైరూట్ నుండి జనీవా వెళ్ళుతున్నది. బ్రిటిష్ కామన్వెల్త్ విమానము ప్రకారము జెట్ ఉదయము 7.08 గంటలకు ఉదున్నంగుటన జరిగింది.

ప్రమాదము జరిగిన సమయములో మౌంట్‌బ్లాంకు శిఖర ప్రాంతమంతా మేఘాలతో కప్పబడి ఉంది.

సంఘటన తొలగట్టా సేకరించబడ్డిన ఒక ఇటలీ సైనిక విమానాలికి, మౌంట్ బ్లాంక్ శిఖర ప్రాంతములో పల్లెలు మచ్చలవలె కనిపించినదని, బోయింగు కూలిన ప్రదేశము ఇదే కావచ్చునని భావించబడుతున్నది.

ప్రమాద కారణాలను తెలుసుకొనుటకు వెంటనే దర్యాప్తు ప్రారంభమైంది.

ఎయిర్ ఇండియాకు చెందిన కాన్వేపన్ విమానము గతవి 1950వ సంవత్సరము నవంబరు 30వ తేదీన ఈ ప్రదేశములోనే కూలిపోయింది.

డా॥ హోమీ భాభా

ప్రమాదానికి గురైన ఈ విమానములో భారత అణుశక్తి కమిషన్ చైర్మన్ డా॥ హోమీ భాభా కూడా ఉన్నారు. జనీవా వెళ్లుటకు లండన్‌లో డా॥ భాభా ఈ విమానములోనే బయలు దేరారు.

ఎయిర్ ఇండియా జనీవా కార్యాలయ రీజియనల్ డైరెక్టరూ, డా॥ భాభా బంధు ఒకరూ, ఎయిర్ ఇండియా అసిస్టెంటు సూపరింటెండెంట్ కూడా ఈ విమానములో ఉన్నారు.

ఎయిర్ ఇండియా సంస్థ అధ్యక్షులు శ్రీ జె. ఆర్. డి. టాటా, ఉపాధ్యక్షులు శ్రీ పి ఆర్. పటేలు నేటి రాత్రి జనీవాకు బయలుదేరుతున్నారు.

విమాన యుద్ధం

విమానదళం గురించి, ముఖ్యముగా ఫయిటర్ స్క్వాడ్రన్ గురించి, సామాన్య ప్రజలకు దాదాపు ఏమీ తెలియకపోవడం కడు శోచనీయము. అందుచేతనే, ఈ అవకాశం విని యోగించుకొని, విమానయుద్ధాల గురించి, ముఖ్యంగా ఫయిటర్ విమానం నిర్వహించే పాత్రను గురించి, కొంతవరకు వివరించి చెప్పాలని తలపెట్టాను.

విమాన యుద్ధంగురించి చెప్పటానికి ముందు ఫయిటర్ విమానమంటే ఎమిటో, అదినిర్వర్తించే పనులేమిటో, యుద్ధసమయంలో దానిపాత్రఏమిటో, విశదీకరించటం అవసరం.

ఫయిటర్ విమానం అతివేగముగా వెళ్ళగలగాలి. దానికి అతిత్వరగా పయనించేశక్తి వుండాలి. అదివేగంగా ఆకాశములో పైకి వెళ్ళగలగాలి, కాల్పులు శక్తి అధికంగా వుండాలి. ఎటువంటివే అటు అది అతిసులభముగా తిరగగలగాలి. ఫయిటర్ విమానానికి ముఖ్యంగా వుండవలసినలక్షణాలువి. శత్రువిమానం మనభూభాగంలో ప్రవేశించి, ప్రమాదము కలిగించటానికి ముందే దాన్ని అధిగమించి, నాశనం చేయాలంటే ఫయిటర్ విమానం అతివేగంగా వెళ్ళగలగటం అవసరం.

వేగంగా పయనించేశక్తి వున్నప్పుడే శత్రువిమానాన్ని త్వరగా చేరుకోవటం గానీ, యుద్ధసమయంలో శత్రు విమానాలను తప్పించుకు వెళ్ళడానికిగా విలౌతుంది. శత్రు విమానంవున్న ఎత్తుకు స్వల్పకాలంలో చేరుకోవాలంటే వేగంగా ఆకాశంలో పైకివెళ్ళే శక్తి అవసరమౌతుంది. శత్రు విమానాన్ని పూర్తిగా ధ్వంసం చేయాలంటే ఫయిటర్ విమానంలో తగిన్ని అయుధాలు అమర్చబడాలి. దీన్నే కాల్పుల శక్తి అంటారు.

శత్రువు మీ విమానాన్ని కాల్చేయటానికి ప్రయత్నిస్తుండగా శత్రు విమానాన్ని తరిమి కొట్టడానికి ప్రయత్నించటమే "డాగ్ ఫయిట్" అంటారు. విమాన యుద్ధమంటే ఇదే. ఫయిటర్ విమానం అతి సులభముగా ఎటుబడితే అటు తిరగగలిగి నపుడు, విమాన యుద్ధంలో ఇదిఎంతగానో ఉపయోగపడుతుంది.

ప్రథమ ప్రపంచ సంగ్రామములోనే విమాన యుద్ధాలకు అంకురార్పణ జరిగింది. ముందుగా వెళ్ళి శత్రుస్థానాలను పరిశీలించి రావడానికీ, బాంబులు ప్రయోగించడానికీ, ఈ యుద్ధములో విమానాలను ఉపయోగించారు. ప్రథమ ప్రపంచ సంగ్రామంలో అద్భుతమైన విమానయుద్ధాలు చాలాజరిగాయి. ఈ కాలంలోనే విమానాలు పల్టీలు కొట్టడములోనూ యితర విషయాలలోనూ అనేక కొత్త పద్ధతులు రూపొందించబడినాయి. విమానాల ఇట్టి లేదా స్క్వాడ్రన్ అనుసరించే ఎత్తులూ విధానాలమీద శాకుండా, విమానాన్ని నిర్వహించేవారి ధైర్యసాహసాలు తెలివితేటలమీదనే ప్రథమసంగ్రామ కాలంలో విమాన యుద్ధాలు ఆధారపడి వుండేవి అయితే, విమాన యుద్ధాలలో అనుసరించే వ్యూహాలు, ఎత్తులు మొదలయిన వాటికి ఈయుద్ధాలలోనే ప్రాధాన్యత ఏర్పడింది.

ఈరోజున విమాన యుద్ధాలు అకాశంలో ఎత్తోఎత్తున జరుగుతుంటాయి. నేలమీద నిలబడిచూస్తే అవి కనిపించవు కూడాను. వాటిలో పాల్గొనే వారికి తప్ప అవి మరి ఎవరికీ తెలియవు. అయితే ఈ రోజు జరిగే విమాన యుద్ధాలలో వీటిలో పాల్గొనేవారికి విమానదళం ప్రధానమైంది. కారణమేమంటే ఇంతకు పూర్వం, విమాన చోదకుడు, తనవిమానం దెబ్బతినేలా శేదా విమానంలో పెట్రోల్ అయిపోతే నూ, విమానాన్ని బలవంతాన ఏ చేలోనో ఏగుంటలోనో దింపేయ గలిగేవాడు. ఈ రోజున జెట్ విమానాలవిషయంలో అది సాధ్యపడదు. ఇవి అతివేగంగా ప్రయాణం చేయడంతో, వీటిని బలవంతాన క్రిందకు దించటం కుదరదు. ఇటువంటి పరిస్థితిలో విమాన చోదకుడు పారాచూ

ప్రణాళికల అమలులో ఇండియా కృషి

అమెరికన్ ఆర్థికవేత్త ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 24

భారత పంచవర్ష ప్రణాళిక మూల విధానము లోపరహితమైనదని అంతర్జాతీయ ఆర్థిక విషయాలలో అమెరికన్ నిపుణుడు డా॥ మార్క్స్ ఎస్ మిలికన్ వక్కాణించారు. అయితే ఇండియాలో వ్యవసాయాభివృద్ధిపట్ల ఇంకా హెచ్చు శ్రద్ధ చూపాలని ఆయన అభిప్రాయపడుతున్నారు. డా॥ మిలికన్ ప్రస్తుతము ఇండియాలో పర్యటిస్తూ ఉపన్యాసాలిస్తున్నారు.

డా॥ మిలికన్ మేసచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాలూకు అంతర్జాతీయ చదువుల కేంద్రము డైరెక్టరు.

ఓవ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యము ఇచ్చిన సంగతి ప్రస్తావించి డా॥ మిలికన్ పుష్కలముగా పంట పండే భిన్న భాగాలు, క్రిమి సంహారక ఔషధాలు, రసాయన ఎరువులను ముఖ్యముగా సాంద్ర ఎరువు పాయ కార్యక్రమము కింద విదియోగించాలన్న, కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ. సుబ్రహ్మణ్యం విధానాలు "గొప్ప విశేషపూరితమైనట్టివి" అన్నారు.

ఇండియాలో శీఘ్ర పారిశ్రామిక అభివృద్ధికిదిగుమతుల తగ్గింపునకు ప్రస్తుతము కొనసాగిస్తున్న కార్యక్రమాన్ని డా॥మిలికన్ ప్రశంసించారు. విదేశాల నుంచి వచ్చే బాన్-పాత్రిక్షు సహాయం (ఫలానా పథకానికని నిర్దేశించబడని అప్పు) కొంచెం పెరగటముద్వారానూ, లేదా ఎగుమతులను కాగా వృద్ధి చేసుకొంటూ విదేశీమారక ద్రవ్య సంపాదనాసాధనాలను పెంచు కోవటము ద్వారానూ వివిధపరిశ్రమల ఉత్పాదన శక్తిని ప్రస్తుత అవకాశాలలోనే హెచ్చించి, అధికోత్పత్తి సాధించవచ్చు ఆ విధముగా మొత్తము ఆర్థిక వ్యవస్థ అహుళముగా విస్తరించేలాగా చేసుకోవచ్చునని ఆయన చెప్పారు.

వ్యవసాయ రంగములో ఎన్ని సమస్యలు ఎదురైనా, పారిశ్రామిక రంగములో ఇప్పటి ఫ్యాక్టరీల శక్తిని పూర్తిగా వినియోగించుకోలేకపోయినా ఇండియాఉత్పత్తి రేటుసంతృప్తికరముగానే ఉన్నదని డా॥ మిలికన్ చెప్పారు. ఆర్థిక కార్యక్రమాలు సత్వర నిర్వహణలో ఎదురవుతున్న అవరోధాలను క్రమముగా అధిగమించటంపట్ల ఆయన హర్షము వెల్లడించారు.

మూడవ ప్రణాళిక అనంతరము ప్లానింగులో విరామము ఏమైనా ఉండాలా అన్నసమస్య గురించి డాక్టరు మిలికన్, ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణలోనూ ప్రణాళికా రచనలోనూ కొన్ని మార్పులు ఉండవచ్చు. ఆయారంగాల మధ్య సమానత్వాన్ని సాధించే నిమిత్తము పద్ధుబాట్లు అవసరమైతే కావచ్చును. కాని మొత్తము అభివృద్ధి కృషిని మందగించకూడదు అన్నారు.

వర్తమాన దేశములో కంట్రోళ్ళు పూర్తిగా తీసివేయటము సాధ్యము కాదని డా॥ మిలికన్ అభిప్రాయము వెల్లడించారు. అయితే వాణిజ్య రంగ శక్తుల భూమికకు మార్గము తగిన పరిగణన ఇవ్వవలసిందే. అన్నారాయన. ధరల నియంత్రణలు విధించటము తగదన్నారాయన. ధరల విషయములో పరిమితులు విధించటానికికూడా కొన్ని సందర్భాలలో కారణాలుండవచ్చునని అయితే ధరలను, లాభాలను మార్కెట్టు వర్గాలే నిర్ణయించేటట్టు ఉత్తమమని ఆయన అభిప్రాయపడుతున్నారు. గుత్త వ్యాపార ధోరణులు పెరిగే ప్రమాద సూచనలు కనపడినప్పుడు ప్రభుత్వముకూడా వ్యాపారము పారంభించి గట్టిపోటీ ప్రవేశపెట్టాలని అన్నారాయన.

ఇండియాలో విదేశీ పెట్టుబడులు ధారాళముగా ప్రవేశించటానికి అడ్డుపడుతున్న ముఖ్య కారణాలలో ఒకటి లాభాలపై పరిమితులు ఉండాలని భారత ప్రభుత్వము నమ్ముతుందన్న అపోహ విదేశీ పెట్టుబడిదారులలో ఉండటము అన్నారాయన. ఉమ్మడి వ్యాపారాలలో విదేశీ పెట్టుబడిదారులకు స్వల్ప అజమాయిషీ మాత్రమే ఉండాలన్న భారత ప్రభుత్వ విధానము ఇండియాకు విదేశీ పెట్టుబడులు ధారాళముగా రావటానికి పెద్ద అవరోధము కారాదని డా॥ మిలికన్ చెప్పారు.

ఇండియాలో ఆర్థికాభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్తులో అమెరికాసహాయ కార్యక్రమము అన్న అంశముపై న్యూఢిల్లీలో జరిగిన గోష్ఠిలో డా॥ మిలికన్ ముఖ్య ఉపన్యాసకులు ఇంకా ఆగోష్ఠిలో 34 మంది అమెరికన్ భారత ఆర్థిక వేత్తలు పాల్గొన్నారు.

"అభివృద్ధి క్రమములో వ్యవసాయము భూమిక" అన్న అంశము గురించి చెబుతూ డా॥ మిలికన్ వచ్చే 10, 15 సంవత్సరాలలో విదేశాలకు పంపటానికి సరిపోయేటంత ఆదనపు ఆహార నిల్వలు అమెరికాకు ఉండకపోవచ్చు కాబట్టి వర్తమాన దేశాలు వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాముఖ్యము ఇవ్వాలని కోరారాయన.

అయితే దేశీయ ద్రవ్యము పొదుపు కోసమని పారిశ్రామిక అభివృద్ధిని విస్మరించకూడదు అన్నారు డాక్టరు మిలికన్. వ్యవసాయ పారిశ్రామిక రంగాలు రెండిటికి సమాన ప్రాధాన్యము ఇవ్వాలని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రకటన

చి॥ రామారావుకు మీ తల్లి నీకోరకు ఆహారము. నిద్రమాని చాల ఆకారోగ్యముగా నున్నది. నీవు యెచ్చట నున్న యింటికి రాగలవు.

ఇట్లు

శ్రీమతి తులశమ్మ

ఇటికాల

డా॥ అలంపూర్,

జి. మహబూబ్‌నగర్.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

1966 జనవరి 28, 29 తేదీల్లో జరిగే గ్రూపు 4 (మినిస్టీరియల్) సర్వీసెస్ పరీక్షకు హైదరాబాద్ సెంటర్‌లో హాజరుకాగోరిన అభ్యర్థులకు పరీక్షలు హైదరాబాద్‌లోని సిటీకాలేజిలో జరుగుతాయని ఇదివరలో తెలుపబడింది. కాని అభ్యర్థులందరకు అక్కడ పరీక్షార్థ వసతి లేనందున ఈ దిగువ పేర్కొనబడిన అదనపు కేంద్రాలు కూడా నిర్ణయమైనాయి అయా కేంద్రాలకు ఎదురుగా అక్కడ పరీక్షలకు హాజరు కావలసిన అభ్యర్థుల రిజిస్టర్ నంబర్లు కూడా పేర్కొనబడినవి.

పరీక్షా కేంద్రం	రిజిస్టర్ నంబర్లు
1. సిటీకాలేజి, హైకోర్టుప్రక్కన, హైదరాబాద్	4581 నుండి 5880
2. కాంపల్లి కాలుర ప్రభుత్వ బహుళార్థసాధక ఉన్నత పాఠశాల, హైదరాబాద్.	5881 నుండి 6898
3. అలియాఅయ్యర్ సెకండరీ పాఠశాల, ఫతేమైదాన్ వద్ద, హైదరాబాద్.	6898 నుండి 6982/పి
4. దాదర్షాట్ కాలుర పాఠశాల, అబిడ్స్, హైదరాబాద్.	15428 నుండి 15842
5. గోషామహల్ కాలుర బహుళార్థసాధక ఉన్నత పాఠశాల, ఉస్మాన్ గంజ్ వద్ద, హైదరాబాద్.	15848 నుండి 16216

ఈమేరకు అభ్యర్థులకు వేర్వేరుగా సవరింపబడిన నోటీసులు పంపబడ్డాయి. వాటిలో వారు 1966 జనవరి 28, 29 తేదీల్లో పరీక్షలకు హాజరుకావలసిన ప్రదేశం పేర్కొనబడింది.

60 యేండ్లకు పైగా

ప్రఖ్యాత ఔషధము

జమ్మివారి వివర్‌క్యూర్

బిద్దల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

బ్రాంచీలు:

బెంగళూరు-2; కుంబకోణం;

తిరుచిరాపల్లి-2; హైదరాబాద్-20

స్త్రీలకు ఆరోగ్య పారిశుద్ధ్య విద్య ఆవశ్యకత

సమాజానికి ఎంతో ఉపయుక్తంకాగలదని బిహార్ గవర్నర్ సూచన

పాట్నా, జనవరి 24

సమాజ పునర్నిర్మాణానికై ఆరోగ్య పారిశుద్ధ్య విజ్ఞానాన్ని స్త్రీలు పొందవలసిన అవసరంకలదని బిహార్ గవర్నర్ ఎం. అనంతశయనం అయ్యంగార్ పేర్కొన్నారు.

స్త్రీలవ్యాధుల అఖిలభారత 18 వ సభలకు పారంభోత్సవంచేస్తూయావనావస్థకూ స్త్రీలు అవలంబించవలసినవిధులేమిటో శాస్త్రీయపద్ధతిలో రూపొందించాలని అజ్ఞానంవల్ల స్త్రీలు వివిధ వ్యాధులకు గురిఅవుతున్నారని శ్రీ అయ్యంగార్ సూచించారు. ఆరోగ్య పారిశుద్ధ్య విజ్ఞానాన్ని స్త్రీలు పొందడంవల్ల స్వల్ప వ్యాధులకు గృహచికిత్సలనే అనుసరించవచ్చని ప్రతి చిన్న వ్యాధికి డాక్టర్లు అస్పత్రులవద్దకు ఉరుకాల్సిన పని ఉండదన్నారు. జనాభా పెరుగుదల సమస్యనుస్పృశిస్తూమనపూర్వులు అనుసరించిన పద్ధతులు ప్రస్తావించారు. ఆనాటి పద్ధతులు ఎంతవరకు శాస్త్రీయమైనవో పరిశోధించవలసిన అగత్యము కలదన్నారు. నేడు కుటుంబనియంత్రణకై అనుసరించే పద్ధతులు స్త్రీల ఆరోగ్యంపై ఎట్టిప్రభావాన్ని చేస్తున్నాయో పరిశీలించాలని సంతానంలేని స్త్రీలకు సంతాన రాహిత్య ఈడేర్పుటకు పరిశోధనలు జరిపించాలని సలహా ఇచ్చారు.



హైదరాబాద్-ఎ

బుధవారము జనవరి 26

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా, 6-45 మాతృవందనం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా, 7-15 లలితసంగీతం, 7-30 ఇండియన్ మార్స్‌ట్యూన్స్, 7-45 మొహమ్మద్ వజీర్, తుమ్రీ, 8-00 అం॥వా, 8-15 సంకీర్తనం, 8-30 దేశభక్తిగీతాలు, 9-00 విరామ సంగీతం, 9-15 రిపబ్లిక్ డే పెరేడ్ (ఢిల్లీ నుండి రిలే), 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళాసమాజం, 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 హైదరాబాద్ వివరణ 2-01 కన్నడ లోకగీతాలు, 2-10 ఉ॥వా, 2-20 మొహమ్మద్ వజీర్: దాదా, 2-30 ప్రసార సమాప్తి.

3-00 ప్రాథమికపాఠశాలలు- రూపకము, 4-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 లలిత సంగీతం, 5-50 పద్యపఠనము, 6-00 అం॥వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా, 7-15 రిపబ్లిక్ దినోత్సవ సందేశం శ్రీ పట్టాభి సీతారామయ్య (ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్), 7-30 పుష్పాంజలి-కవిత, 7-45 రేడియో వార్తావాహిని (ఆంధ్ర) ప్రదేశ్‌లో రిపబ్లిక్ దినోత్సవాలపై సమీక్ష), 8-00 పాంచజన్యం, (అత్యవసర పరిస్థితిపై సంగీత రూపకం-రచన: కె.వి.ఎస్. శాస్త్రి, సంగీతము: రవి), 8-30 భారతీయ జాతీయగీతభక్తి- రూపకం (హిందీ), రచన: రామమూర్తి "రేణు", 8-45 సుగం సంగీత్ 8-55 టూ పిక్ ఫర్ టుడే, 9-00 అం॥వా, 9-15 ఉ॥వా, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 నవరస్, 10-30 మొహమ్మద్ వజీర్; దాదా, తుమ్రీ 10-45 అం॥వా, 10-50 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

(హైదరాబాద్ మాత్రమే)

89.42 మీ (8355 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 11-30 ప్రసార సమాప్తి.

12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన 2-01 జయలక్ష్మి సంతానం, 2-30 ప్రసార సమాప్తి.

3-00 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె॥వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-55 హైదరాబాదు ఎ వలె, 9-15 ఫోకస్, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 ఢిల్లీ నుండి రిలే, 10-45 హైదరాబాదు ఎ వలె, 10-50 ప్రసార సమాప్తి.

ఈదుల్ ఫితర్ సందర్భంలో ముస్లింల ప్రార్థనలు

కలకత్తా, జనవరి 24

ఈదుల్ ఫితర్ పండుగనాడు నగరములోని 50 వేల మంది ముస్లిమ్‌లు మానుమెంటు మైదానంలో ప్రార్థనలు జరిపారు. ప్రార్థనకు వచ్చినవారి నుద్దేశించి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రసంగించారు.

నగరంలో ఇతరమసీదులలోకూడా ప్రార్థనలు జరిగినవి.

నేటి ఉదయము ఢిల్లీలో వి ముస్లిమ్‌లు ప్రార్థనలు జరిపారు అమ్మమసీదుకు అధిక సంఖ్యలో ముస్లిమ్‌లు వచ్చారు. శ్రీ హుమాయూన్ కబీర్, షానవాజ్‌ఖాన్, లక్ష్మీగులాం మహమ్మదు, ముస్లిమ్ దేశాల దౌత్య నిర్వాహకులు కూడా ప్రార్థనలకు వచ్చారు.

నిజామాబాదు మంచినీటి సరఫరా పథకం తలకిందులు

సక్రమ నీటి సరఫరాకు పౌరుల అభ్యర్థన

(గోలకొండ ప్రత్యేక విలేఖరి)

నిజామాబాద్, జనవరి 24

నిజామాబాదు పట్టణములో నాల్గు యిదు సంవత్సరములనుంచి తుంచినీటి కొరత ప్రతి ఏటా తీవ్ర సమస్యగా తయారు అవుతు ఉన్నది. నిజామాబాద్ మున్సిపాల్టీ మంచినీటి సరఫరా పథకమునకుగాను రు. 19 లక్షలను పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్‌కు కేటాయించినట్లు తెలుస్తున్నది. అనీటిసరఫరాకు కావలసినట్టడాలనుమూడు వర్షర సంవత్సరములనుంచి నిర్మించడము ప్రారంభమైనది. పట్టణములో పైపులైనులు, హైడ్రంట్లు మొదలయిన పనులుపూర్తి అయినవి. కాలువలనుంచి చెరువులోనికి నీరు తీసుకొని దాని దరుగునుంచి టాంక్‌లోకి సరఫరాచేసి అనీటిని పట్టణంలో సరఫరా చేయాలని పథకంలో పేర్కొనబడినది. ఇట్టి పథకము తలకిందులయినది. ప్రస్తుతం చెరువులోనుంచి నీరు కాలువలోనికి వెళ్ళుతున్నది. మళ్ళీ ఇట్టి పథకమును మార్చి పంపింగ్ నిస్సంధ్యారా చెరువులోనికి నీరు తీసుకొని టాంక్ నింపారు టాంకు నింపినతర్వాతపిల్టర్ బెడ్ రెండుగదులలో ఖాళీఅయినది. ప్రభుత్వం ఇట్టి పథకముపై తగుచర్య తీసుకొని పట్టణము ఎదుర్కొనుచున్న మంచినీటి కొరతను తీర్చవలయునని పౌరులు అభ్యర్థిస్తున్నారు.

విజయవాడ

857.1 (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె॥వా, 7-15 ప్రాణిని, దేశభక్తి పాటలు, 7-30 సంగీత శిక్షణ, 7-45 వీణ: నీలయ విద్వాంసుడు, 8-00 అం॥వా, 8-15 హిం॥వా, 8-30 హైదరాబాదు వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే, 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, 1-00 మహిళాసమాజం. 1-30 అం॥వా, 1-40 హిం॥వా, 1-50 తె॥వా, 2-00 దేశభక్తి పాటలు, 2-15 ఆంగ్లములో, 2-45 దేశభక్తి పాటలు, 3-00 ప్రాథమిక పాఠశాలలు రూపకం, సమర్పణ: "అరవి", 4-00 బాలరాజ్యం 4-45 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 హైదరాబాదు వలె, 6-00 అం॥వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము (హైదరాబాదు నుండి రిలే), 6-30 వ్యావసాయికవిషయాలు 7-00 తె॥వా, 7-15 ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రిపబ్లిక్ దినోత్సవ సందేశం 7-30 కుసుమాంజలి: పద్యములు, కవుల: వావిలాల సోమయాజులు, పైడిపాటి సుబ్బరామశాస్త్రి డా॥ జి.వి. కృష్ణారావు, 7.45 రేడియో వార్తావాహిని, 8-00 నాటిక (హైదరాబాదు నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-55 టూ పిక్ ఫర్ టుడే, 9-00 అం॥వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతం. 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 రేడియో వార్తావాహిని (విజయవాడ నగరంలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలపై రేడియోసమీక్ష), 10-15 వాద్యబృందం సమర్పణ: ప్రాథమిక సంగీత పాఠశాల, విజయవాడ, 10-35 ప్రసార సమాప్తి.

శ్రీమతి ఇందిరాగాంధీ-శ్రీ కామరాజ్‌ల సంప్రదింపులు

న్యూఢిల్లీ, జనవరి 24

ప్రధానిగా నియమితులయిన శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజు అను కలుసుకొన్నారు. ఇరువురూ అరగంటకాలం చర్చలు జరిపారు.

శ్రీ సర్దార్ సింగ్, శ్రీ జగజీవన్ రాం పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్ కిషన్‌లు నేటి ఉదయం కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకొన్నారు.

మణిపూర్ రైఫిల్స్ గస్తీ బృందంపై నాగదుండగుల కాల్పులు

ఒక గస్తీ సైనికుని మృతి, మరో ఇద్దరికి గాయాలు

ఇంఫాల్, జనవరి 24

మణిపూర్‌లోని తెనెగోపాలు సబ్‌డివిజన్‌లోని వారుమ్ సమీపంలో నాగదుండగులు మణిపూర్ రైఫిల్సు కాపలా దళంపై దాడిచేయగా ఒక గస్తీసైనికుడు చనిపోయాడు; మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినారు. గస్తీ ఇళంమరియు నాగ విద్రోహులమధ్య భారీగా కాల్పులు జరిగాయి. నాగదుండగులు తేలికరకం మెషిన్ గనులు రెండు అంగుళాల వ్యాసపుపరిధిగుండలను ఇతర ఆయుధాలను వాడారు.

అతిమధురానికి మధురాపురం

ఐరోపాఖండంలోని ఏకైక చికిత్సాలయం

బాడ్ ఒయన్‌హాసెన్, జనవరి 24

ప్రపంచంలో నేడు సుమారు అయిదులోట్ల మంది 'అతిమధురం' వ్యాధితో బాధపడుతున్నారు. అంతకు ముందు మరణమే చికిత్స అయిన ఈ వ్యాధి (కొన్ని కొన్ని దేశాల్లో ఒకప్పుడు అతిమధురంతో బాధపడేవారికి మరణశిక్ష విధించేవారట) 1921 లో ఇన్సులిన్ వైద్య జగత్తులో కాలిడగానే, తన ప్రాముఖ్యాన్ని కోల్పోయింది. వైద్య శాస్త్రంలో ఈ వ్యాధిపై మరికొన్ని పరిశోధనలు జేయటానికి, చికిత్సలో కొత్త కొత్త విధానాలు అనుసరించటానికి అవకాశం ఏర్పడింది. "అతిమధురం" వ్యాధికి గురైనవారు జీవచ్ఛవాలమనుకొనేవారొకప్పుడు. అంతేగాక, అటు వ్యాధి చికిత్సనటంటే తెలియదు, కావుదాదు. రోగంతో కుములుతూ బతికే ఉండాలాయెనూ.

కాని అతి మధురం రోగులకు మధురాపురమా అన్నట్లు ఇటీవలే పశ్చిమ జర్మనీలోని బాడ్ ఒయెన్‌హాసెన్‌లో ఒక ప్రత్యేక వైద్యాలయాన్ని నెలకొల్పారు. అతిమధురం వ్యాధి చికిత్సకుగాను ప్రత్యేకంగా నిర్మితమైన వైద్యాలయం ఐరోపాఖండమంతటికీ ఇదొక్కటే. అధునిక పరికరాల్తో, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరగటానికి తగు ప్రయోగశాలల్తోను, రోగులకు తగు వసతి సౌకర్యాలతోనూ, 195 మందికై ఉద్దేశించబడిన ఈ వైద్యాలయం నిర్మాణానికి రెండు సంవత్సరాలు పట్టింది. నిర్మాణానికి 180 లక్షల రూపాయలు వ్యయమయ్యాయి.

ఈ పరిశోధనకు ఎంతో ప్రాముఖ్యమేర్పడిన ఈ వైద్యాలయం, అనతికాలంలోనే వైద్యశాస్త్రంలో పరిశోధనాన్ని ప్రారంభించి అతి మధుర వ్యాధులపై పరిశోధనలు జరుగుతున్న అంతర్జాతీయ సంఘానికి తోడ్పడగలదని దీన్ని సందర్శించి అచ్చట చికిత్సా విధానాన్ని ప్రయోగాల్ని, పరిశోధనల్ని పరిశీలించిన డయోబెటిక్, పరిశోధనా సంస్థ అంతర్జాతీయ ప్రెసిడెంట్ డా॥ రోథర్ వెల్లడించారు. ఈ వైద్యాలయానికి ఒక ప్రత్యేక గ్రంథాలయం కూడా వుంది.

అతి మధురం వ్యాధి నయంకాదనంటే రోగి కేవలం మాత్రలు మింగి ప్రయోజనంలేదు, ఆహార విహారాల్లో కొన్ని కఠిన నియమాలు పాటించక తప్పదు. (ముదిరిపోయిన అతిమూత్ర వ్యాధి మాటికి రోటికి ఏ ఒక్కరిలోగాని వయమవదు, చికిత్సలెన్ని చేసినా ఏదో కాకతాళీయంగా ఉపశాంతి కల్గుతుందంతే)-గాని రోగి, ఒక ప్రక్క జబ్బును గూర్చి బాధపడుతాడు. ఇటు నియమస్థుల మధ్య నగిలిపోతాడు. అందుకే తియని మందుల్తో, తియని చికిత్సా విధానంతో ఈ మధురంగాని అతి మధురవ్యాధిని రూపుమాపటానికి పశ్చిమ జర్మనీలోని ఆవైద్యాలయం కృషిచేస్తుంది.

ఇన్సులిన్ కనుగొనకముందు, (కనుగొనిన తర్వాత గూడా కొందరి విషయంలో) అతి మధురంతో బాధపడే వారిని, వైద్యులు, ఆహారం విషయంలో కఠినమైన నిబంధనలతో మాడ్చేవారు. వారు జీవించి ఉండాలంటేమరే విధానం వాటి వైద్యులకు తెలియదు. కారణంగా, కొన్ని వేలల్లో ఏళ్లో గడచేసరికి, రోగి బలహీనతతో మంచానికి అంటుకుపోవటం జరిగేది.

బాడ్ ఒయెన్‌హాసెన్‌లోని వైద్యాలయంలో అటువంటి బాధలేవీలేవు. రోగులకు రుచికరమైన ఆహార పదార్థాలు లభిస్తాయి, పైకి బాహాటంగా కేలిగ్గా కనిపిస్తూ దేహాన్ని రోగికి తెలియకుండా అలసిపోయేట్లు చేసే వృత్తులు, వినోదాలు, విహారాలు, ఆటపాటలు, వ్యాయామ పరిశ్రమలన్నీ నిపుణులు పరిశీలనలో జరుగుతాయి. రోగి రోగాన్నేగాక, సంగ్రహాన్ని గూడా మరచిపోతాడంటే అతిశయోక్తిగాదు.

ఈ వైద్యాలయ నిర్మాణం, పశ్చిమ జర్మనీలోని అతి మధురం వ్యాధి నిపుణుడు డా॥ బాన్సే, రెండవ ప్రపంచ సంగ్రామం ముందు ప్రముఖ వైద్యశాస్త్రజ్ఞుడైన డా॥ కట్టు తన చిన్న వైద్యశాలలో అతి మధురం రోగులకు ప్రకృతి చికిత్స తరహాలో చికిత్సచేసేవాడు. ఆ ప్రకృతి చికిత్సాలయమే డా॥ బాన్స్‌లో గాఢమైన సంకల్పాన్ని కల్గించి, నేడు అతిమధురం వ్యాధి చికిత్సను ఐరోపాఖండంలో ఏకైక వైద్యాలయమైంది, అతిమధురం రోగులకు మధురాపురమైంది.

(యు. పి. ఎస్.)

నేడే చూడండి:

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 6-15, 9-30

డా॥ ఎస్. టి. రామారావు, దేవిక, ఎస్.వి.రంగారావు, పద్మనాభం, శాంతారావు, గీతాంజలి.

తమ ప్రెసిడెంట్ అయూబ్‌నే దూషిస్తున్న పాకిస్తాన్

న్యూఢిల్లీ, జనవరి 24

(యు. పి. ఎస్.) ఇటీవల జరిగిన యుద్ధంలో తాము భారతదేశంకన్నా మూడు రెట్లు ఎక్కువ ప్రాంతాన్ని స్వాధీనపరచుకున్నామని దుష్ప్రచారం ప్రారంభించిన పాకిస్తాన్, నేడు తమ ప్రెసిడెంటుపై ఆరోపణలను కేంద్రీకరించి దుష్ప్రచారం జరుపుతున్నది.

తాష్కెంట్ సర్యుద్ధ సంధి పరతులు పాకిస్తాన్ ఓటమికి, తీవ్ర పరాభవానికి కారణమయ్యాయని, ఫలితంగా ఎక్కడో నష్టపోవటం జరుగుతుందని పాకిస్తాన్ ప్రజలు అనుకుంటున్నారు. (తాష్కెంటు సమావేశాన్ని జరపవలసిన పాకిస్తాన్ ప్రజల్లో ఈ విధమైన మార్పుకలగటానికి కారణం, అయూబ్‌ను కూలదోయటానికి వెనుక కుట్రదుష్టశక్తులు గావిస్తున్న తతంగమేమో అనిపిస్తున్నది); తమ తమ సైన్యాలు ఆగస్టు 5 నాటి స్థావరాలకు వైదొలగాలనటం, పాకిస్తాన్ యుద్ధంలో ఆక్రమించిన ప్రాంతాన్ని వదులుకోవటమే గదా అని వారు ప్రశ్నిస్తున్నారు. నిర్యుద్ధ సంధికి ముందు మనసుతో అంగీకరించిన అయూబ్‌ఖాన్, అతని ప్రభుత్వం ప్రజల్లో చెలరేగిన అసంతృప్తిని పారదోలటమెలాగో తెలియక సతమతమౌతున్నారని తెలుస్తున్నది.

14వ సంయుక్త వారం

హృదయోద్వేగంతో అనుమానాస్పద పన్నివేళాంచారి ఆనందించండి

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(ఈస్టుమన్ కలర్)

(పరదేశీయులకు మాత్రమే)

డా॥ పంజా, మనోజ్, మెహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్‌బోస్, కుదప్‌పురి, షాకెజ్.

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

ప్రకాష్ గుల్బర్గా అమర్ టాయా జాల్నా విజయ రిలీజ్

12వ సంయుక్త వారం

తప్పక చూడవలసిన చిత్రం.

చేతన్ ఆనంద్ వారి:

హఖీఖత్

(రాష్ట్రపతి పతకాన్ని పొందిన ప్రముఖ హిందీ చిత్రం)

డా॥ బాల్‌రాజ్ సహాని, ధర్మేంద్ర, జయంత్, విజయ్‌ఆనంద్, చాంద్ ఉస్మాని, నూతన నటి ప్రియ.

దర్శకత్వం: చేతన్ ఆనంద్ సంగీతం: మదన్ మోహన్

రాయల్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్

రోజు 8 ఆటలు: 2-45, 6-00, 9-30

6వ సంయుక్త వారం

రామకృష్ణ ఎన్. ఏ. టి. కంబైన్స్

శ్రీకృష్ణ పాండవీయం

చిత్రానువాదం, దర్శకత్వం: యన్. టి. రామారావు

సంగీతం: టి. వి. రాజు నిర్మాత: యన్. త్రివిక్రమరావు

సంగీతం: టి. వి. రాజు

డా॥ ఎన్. టి. రామారావు, శాంతారావు, ఉదయ్‌కుమార్, రాజనాల, కాంతయ్య, లోకనాథ్, ధూళిపాళ, ప్రభాకరరెడ్డి, ముక్కామల, సత్యనారాయణ కె. ఆర్. విజయ, ఎస్. వరలక్ష్మి, గీతాంజలి, రత్న.

ప్రభాత్ (హైదరాబాద్) అశోక్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికింద్రాబాద్)

రోజు 8 ఆటలు: 1-45, 5-45, 9-30

రామా (వరంగల్) అశోక్ (నిజామాబాద్) శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)

—ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్

ప్రతివారు ప్రముఖంగా పొగడుచున్న చిత్రం.

కిరన్ ప్రొడక్షన్స్:

నీలాఆకాష్

(ఈస్టుమన్ కలర్)

నిర్మాత మరియు దర్శకుడు: రాజేంద్రభటియా సంగీతం: మదన్ మోహన్ కథ: మోహన్ కుమార్

ఫొటోగ్రాఫీ: కె. హెచ్. కపాడియా మాటలు: సర్ షాన్ సైలాని

డా॥ ధర్మేంద్ర, మాలాసిన్హా, మెహమూద్, శశికళ, రాజ్‌మెహరా, సులోచన, మదన్‌పురి.

ప్యాలెస్ హైదరాబాద్ ప్రకాష్ మంగళ్‌హాట్, హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

రోజు 8 ఆటలు: 3-00, 6-15, 9-30

అన్ని థియేటర్లలో 2 హృదయగతులకు అడ్వాన్సు బుకింగ్

మరియు పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్; లిబర్టీ వాంకిడి; రఘువీర్ చిత్రమందిర్ వర్ధన్; అప్సరా కొరంగాబాద్; న్యూమదన్ గుల్బర్గా; చిత్రలేఖ బీదర్; విజయటాకీస్ హన్మకొండ; విజయ లాతూర్

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్

శాంతిదూత శ్రీలాల్ బహదూర్ శాస్త్రి

ఆచార్యమామిడిపూడి వెంకటరంగయ్యగారి రేడియో ప్రసంగం

ఇటీవల అకాలమరణానికి గురియై, 50 కోట్ల భారతప్రజా నీకాన్సెగాళ, శాంతినికాంక్షించే ప్రపంచంలోని కోటాను కోట్లజనాన్ని దుఃఖసాగరంలో ముంచిన ప్రధాని శ్రీలాల్ బహదూర్ శాస్త్రిగారి జీవితం బహుముఖ ప్రజ్ఞతో కూడుకొన్నది.

పదిహేడవ ఏట విద్యార్థిగా వారు మహాత్మాగాంధిగారికి అనుచరులయి స్వాతంత్ర్య సమరమందు పాల్గొని, అనేక పర్యాయాలు అనేక సంవత్సరాలకాలం కారాగారశిక్ష అనుభవించిన యోధాగ్రేసరులు, పవిత్రస్వభావి పాత్రుడయిన లాలా లజపతిరాయి గారి పీపుల్స్ ఆఫ్ ఇండియా సొసైటి ప్రజాసేవా సంఘంలో యావజ్జీవ సభ్యులయి దేశసేవకయి జీవితాన్ని అంకితం చేసుకొన్నవారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామానంతరం నిర్మాణాత్మకమైన రాజకీయరంగంలో ప్రవేశించి రాష్ట్రాంగసభలో సభ్యుడుగా రాష్ట్రాంగాన్ని రూపొందించడంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రధమ మంత్రివర్గంలో సభ్యుడై, అల్ప సంఖ్యాకవర్గానికి చెందిన వారన్న కారణాన తమ ఉద్యోగాలకు భంగం కలుగుతుందేమో అని భయపడుతూవచ్చిన ముస్లిం పోలీసు ఉద్యోగులకు అభయ ప్రదానముచేసి, స్వతంత్ర భారతదేశములో అధిక సంఖ్యాకులయిన హిందువులకు ఎలాటి స్థానంఉన్నదో, అలాటి స్థానమే అల్పసంఖ్యాకులకు ఉన్నదని మాటలచేతనూ, క్రియా రూపంలో దృఢపరచారు. ప్రజలందరి మధ్య సమైక్యత ఉన్నప్పుడే, దేశంపురోగమించగలదనే భావాన్ని ఆధారం చేసుకొని, వారి జాతీయ కమాలన్నిటినీ పొగిడారు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలోనూ, తర్వాత జరిగిన వాటిలోనూ శాంతిగెలు పక్షంలో తల ఎత్తిన విభేదాలను తనమధ్యన స్థిత్వం ద్వారా తొలగించి, అందరిలోనుసామరస్యాన్ని కల్పించి, శాంతిగెలు విజయానికి, తద్వారా సుస్థిర మంత్రి వర్గాల స్థాపనకు, ప్రధాన పాత్రధారులయ్యారు. ఏ రాష్ట్రంలోగానిమంత్రుల మధ్య, ముఖ్యాలమధ్య చీలికలు ఏర్పడ్డప్పుడు, వాటిని తొలగించి, పరిపాలన కుంటుపడుకుండ చేయగల సమర్థత వాటిలో మూర్తీభవించి ఉన్నదనే ప్రఖ్యాతిని సంపాదించారు. 1952 తర్వాత కేంద్రమంత్రివర్గంలో మంత్రియై పండిట్ నెహ్రూకు సమ ప్రాధాన్యకలాపాలలో అంతగానిలబడి, రాష్ట్రాలలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన సమయములన్నిటిలో, ఆయా రాష్ట్రాలకు వెళ్ళి, వివిధ పక్షాల దృక్పథాలను చక్కగా అర్థం చేసుకొని, వారితో సంప్రదింపులు సాగించి, అందరికీ అంగీకారయోగ్యమయిన విధానాలను సమకూర్చి, వివాదాలను పరిష్కరించడంలో సిద్ధహస్తులయ్యారు. ఎవరి మనస్సును నొప్పించకుండా, నెమ్మదిగా, అందరికీ నచ్చచెప్పి, అందరూ కలిసి ఒక బాటపైన నడిచేటట్లు చేయడంలోవారు ప్రదర్శించిన చతురత అసమానమైనట్టిది. అస్సాం రాష్ట్రములో అసామీను, బెంగాలీలమధ్య మనస్పర్థలు ఏర్పడి, అల్లరులకు, అస్తి నష్టానికి దారితీసి, బెంగాలీలనేకులు శాంతికాముకులుగా అస్సాంనుండి పశ్చిమ బెంగాలుకు తరలిపోవడం జరిగి, ఆ రెండు రాష్ట్రాలమధ్య సంఘర్షణ ఇనుమడించి దౌత్యసంబంధాలు, ప్రమాదము సంభవించే సూచనలు ఉత్పన్నమయినప్పుడు లాల్ బహదూర్ అస్సాంవెళ్ళి, ఉభయ ప్రజల వారికీ రాజీకుదిర్చి, రాష్ట్రాల సమైక్యతను నిలబెట్టారు. వారి జీవితములో ఈలాటి ఘట్టాలు ఎన్నో ఉన్నాయి. వారుఎన్నిరుదులకయినా అస్త్రులు. కాని "శాంతిదూత" అనే బిరుదు ఒక్కటే వారిలోని సుగుణ సంపత్తి సంతతం సుస్పష్టం చేయగలదని చెప్పవచ్చు. దేశంలోను, దేశాల మధ్యను శాంతిస్థాపనకయి వారుచేసిన కృషి, వారు తలపెట్టిన కార్యకలాపాలు వారి శాశ్వతకీర్తి ప్రధానమైన ఆధారం. తరతరాల వరకువారు శాంతిదూతగా మానవకోటి హృదయ ఫలకంలో ఉండిపోతారు.

దీనికి నిదర్శనముగా వారి రాజకీయ జీవితంలోని కొన్ని ప్రధాన సంఘటనలను మనం స్మరణకు తెచ్చుకొనదము అవసరం.

1962 లో అకస్మాత్తుగా కాశ్మీరులోని మసీదులలో ఒక దానియందు వందలకొద్ది సంవత్సరాలుగా దాచి ఉంచబడ్డ మహమ్మదు ప్రవక్తయొక్క పవిత్ర చిహ్నం ఒకటి అదృశ్యమైపోయింది. రాష్ట్రంలోని ముస్లింలకు ఇది ఒక గొప్ప ఆందోళన కారణమైంది. మత కలహాలు తలఎత్తి, విచ్ఛిన్న శక్తులు బలపడే సూచనలు కన్పించాయి. ప్రభుత్వం ఏలాగో అపవిత్ర చిహ్నాన్ని వెతకి, తిరిగి మసీదులోచేర్చ కలిగిందికాని, అనేకులు ఇది నిజమైన పవిత్ర చిహ్నము అవునో కాదో అనే సందేహంలో పడ్డారు. అలాటి సందర్భంలో మన ప్రధాని నెహ్రూ అదే కాశ్మీరులో బహదూర్ శాస్త్రిగారిని వెళ్ళి ముస్లిం నాయకులందరితో సంప్రతించి, వారిద్వారా, అపవిత్ర చిహ్నం వందలాది సంవత్సరాలుగా, దాచి ఉంచబడ్డ చిహ్నమేఅని ఋజువు చేసి, ఉద్రిక్తతను తగ్గించి, శాంతిని స్థాపించారు. ప్రజలకు ప్రభుత్వమందు విశ్వాసము బలపడుటకుగాను, అంతకు పూర్వం పదకొండు సంవత్సరాలుగా కారాగార బద్ధులైఉండిన షేక్ అబ్దుల్లాను విడుదలచేయించారు, వారి రాజనీతిజ్ఞతను, ఇది ఒక గొప్ప కారణముగా అందరూ భావించారు.

అస్సాం, కేరళ, కాశ్మీరు మొదలయిన రాష్ట్రాలలో ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితులు దేశంలోని అంతరంగిక విషయాలకు సంబంధించినట్టివి. కాని ఇరుగు పొరుగు దేశాలతో 1963 వాటికి ఇంతకంటె ఉద్రిక్తతగాంచిన పరిస్థితులు కొన్ని ఏర్పడుతూవుండినాయి. వాటిని పరిష్కరించి, అన్నిదేశాలతో రాజీకుదుర్చుకొంటేగాని దేశము పురోగమించడం సాధ్యంకాదని లాల్ బహదూర్ శాస్త్రి గ్రహించి, అందుకై ఎంతో కృషిచేశారు.

ఈసందర్భంలో మనం గుర్తించవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. వీటిలో మొదటిదిమనం ఎదుర్కొనవలసిన శత్రువులు బాహ్యదేశాలుకావు, మన దేశంలోని విపరీతమైనదారిద్ర్యం అజ్ఞానం, అనీతి, అత్యంతంగా పెరిగిపోతూఉండే జనాభా-ఇవి మనం ఎదుర్కొనవలసిన శత్రువులు. మన శక్తి సామర్థ్యాలనన్నిటిని వీటిపై విజయం సాధించడానికి వినియోగించడమే పోతజ్ఞత అనేదిలాల్ బహదూర్ శాస్త్రిగారి దృఢవిశ్వాసం. అందుచేత ఇరుగు పొరుగుదేశాలతో మనకు చారిత్రకంగా ఏర్పడ్డ వివాదాలను శాంతియుతంగా పరిష్కారం చేసుకొన్నప్పుడే ఈఅంతరంగిక శత్రువులను మనం ఎదుర్కొనడము సులభసాధ్యం అవుతుంది. ఇలా కాకుండా మన ము ఎదుర్కొనవలసిన బాహ్య శత్రువులందరితో దైత్రాలపరు ప్రమాదకరమైంది. దానిని ఎదుర్కొనివిజయాన్ని సాధించే సందర్భములో, మన సరిహద్దులలో ఉండే నేపాలు, భూటాన్, సింహళం మొదలైన దేశాల మిత్రత్వం, సౌహార్దం మనకు ఎంతో అవసరం.

ఆకారణంచేత ఈదేశాలతో మనకు ఏర్పడ్డ వివాదాలను, కొంత నష్టమైనా భరించి, రాజీమార్గాన్ని పరిష్కారము చేసుకొనడం పోతజ్ఞత అనే నిశ్చయానికి లాల్ బహదూర్ శాస్త్రిగారు ప్రధాని కాక పూర్వమే వచ్చారు. దానిని అనుసరించి వారు ఈదేశాలన్నిటితో కూడా స్నేహ సంబంధాలు బలపరచగలిగారు.

1963 లో నేపాలుకు వెళ్ళి రాజు మహేంద్రగారితో చర్చలుజరిపి, అదివరకు వారికి మనపైఖరిపట్ల ఏర్పడిన అపోహలు తొలగించి, వారి మిత్రత్వాన్ని సంపాదించారు. నేపాలుకు ఆర్థిక సహాయము చేయడానికి మాతన కార్యక్రమాలను ప్రారంభించారు. అందుచేతనే ప్రస్తుతం నేపాలు, భారతదేశాలమధ్య పూర్తి స్నేహం ఏర్పడ్డది. ఇలాగే సింహళంలోని భారతీయుల విషయమై అప్పటి ప్రభుత్వముతో ఏర్పడ్డ కొన్ని వివాదాలను ప్రధాని అయిన తర్వాతలాల్ బహదూర్ శాస్త్రి పరిష్కరించారు. లక్షలాదిభారతీయులు సింహళాన్నివదలి భారతదేశానికి రావడానికిశాస్త్రిగారుఅంగీకరించారు దీనిని కొందరు విమర్శించినా ఇదియే తగిన పద్ధతిఅని చెప్పకతప్పదు బర్మాదేశంతో కూడా ఈలాటివివాదమే కొంతకాలం నుండి ఏర్పడ్డది. దానినికూడా శాంతియుతంగా శాస్త్రిగారు పరిష్కారము చేయగలిగారు. ఈమూడు దేశాలతో మన సంబంధాలు రెండు మూడు సంవత్సరాల క్రిందటికంటెఇప్పటికి మెరుగుపడడానికి కారణం శాస్త్రిగారి శాంతి ప్రియత్వమే.

వీటి అన్నిటికంటేకూడా పాకిస్తాన్ పట్ల వారు ప్రదర్శించిన వైఖరి వారి శాంతి ప్రియత్వానికి ప్రభావ నిదర్శనము అని చెప్పవచ్చు. పాకిస్తాన్ మన దేశంపై దురాక్రమణదేసింది. ఆకారణముగా మనతో యుద్ధానికి దిగింది దానిపై మనం విజయం సాధించాం. బలప్రయోగానికి, బలప్రయోగమే జవాబు అని స్పష్టం చేశాము. కాని ఈరెండు దేశాల మధ్య సంఘర్షణ, ఎంతో నష్టదాయకము, యుద్ధంద్వారా ఏసమస్యలు శాశ్వతముగా పరిష్కారము కావాలవు అనే సత్యాన్ని శాస్త్రిగారు గ్రహించి, తాష్కెంటులో అయూబ్ ఖాన్‌తో సంప్రదింపులు సాగించుటకుఅంగీకరించి ఉభయదేశాలమధ్య ఉత్పన్నంఅయిన సమస్యలను బలప్రయోగము ద్వారా కాకుండా, శాంతిమార్గాన పరిష్కరించుకొనడానికి అయూబ్ ఖాన్ యొక్క అంగీకారాన్ని పొందారు. శత్రువని భావించదగిన పాకిస్తాన్‌తో ఈలాటి సంధి చేసుకొనుట అనేది శాస్త్రిగారి రాజకీయ దక్షతకు, శాంతి ప్రియత్వానికి మకుటాయమానమైన చిహ్నం అని ప్రపంచంలోని రాజకీయ వేత్తలందరు విచారించారు ఈ లాటి శాంతి కృషిలోనే శాస్త్రిగారు త్యాగము కూడా చేశారు. వారు శాంతమూర్తులు. వారు అజాత శత్రువు. భారతదేశము అణుబాంబును తయారుచేయకూడదనే నిర్ణయానికి వారు రావడం దీనిమూలముగానే, వారి శాంతిప్రియత్వమే వారికి మానవ చరిత్రలో శాశ్వతస్థానాన్ని కల్పిస్తుంది. (ఆకాశవాణి. హైదరాబాదు, సౌజన్యంతో.)

శ్రీసూర్యప్రకాష్‌కు కేంద్ర లలితకళా అకాడమీ బహుమతి

న్యూఢిల్లీ, జన 24

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చిత్రకారుడు శ్రీసూర్యప్రకాష్ తైలవర్ణ చిత్రానికి కేంద్ర లలితకళా అకాడమీ బహుమతి లభించింది.

విదేశీయులూ తొమ్మిదిమంది చిత్రకారులకూ, ఒక శిల్పికి ఈసంవత్సరము ఈ సంస్థ బహుమతులు లభించాయి.

ఉత్తమ చిత్రానికి ప్రతి సంవత్సరం బంగారు ఫలకాన్ని బహూకరిస్తూ ఉంటారు. ఈ సంవత్సరము దానికి అర్హమైన చిత్రమేదీరాలేదనీ జడ్జీలు ప్రకటించారు.

దిగువ వారికి ఈసంవత్సరం బహుమతులు లభించాయి: శ్రీయుతులు సూర్యప్రకాష్, కె. సుల్తానలీ, అంతాదాస్, యం. కె. బర్మన్, ఆర్. యస్. బావా, బి. భట్టా, డి. కె. దాస్‌గుప్తా, పి. కర్మాకర్, కె. యస్. కుల్‌కర్ణి, పి. వి. జానకిరాం.

బహుమతి పొందిన వారికి కేంద్ర విద్యామంత్రి భాగ్లా, ఒక పరిస్థితిలోనూ, వెయ్యి రూపాయల చెక్‌ను అందచేశారు.

—:o:—

శ్రీ కుసుమహరనాథ కల్యాణ మహోత్సవము

హైదరాబాదు, జనవరి 24

విద్యానగర్‌లో శ్రీ కుసుమహరనాథ ఆశ్రమములో శ్రీ కుసుమహరనాథుల దివ్య కల్యాణ మహోత్సవము శనివారం 29-1-1966 సాయంకాలము 4 నుండి 8 గం. లవరకు జరుగును. ఆదివారము 30-1-1966 ఉదయము 5 గం. లనుండి సోమవారము ఉదయము 5 గం. లవరకు ఏకాహ నామ యజ్ఞము జరుగును.

ఇస్త్రీకి గుడ్‌బై

"ఉతికి ధరించండి"

ఇస్త్రీ చేయనక్కర్లేదు

స్టుట్‌గర్టు, జన 24

లక్షలాది జర్మన్ గృహిణులు ఇస్త్రీకి గుడ్‌బై కొట్టి, విశ్రాంతిగా నిట్టూర్పు వదలబోతున్నారనే వర్తమానాలు వచ్చాయి. ఇస్త్రీ చేయనక్కరలేదనే గ్యారంటీతో దుస్తులు విక్రయించవచ్చు అని తయారుచేసిన దుస్తులు ధరించినా, ఉతికినా వాటి మడతలు సలగవు అని వాటిని తయారు చేసి, అమ్మే వ్యాపారస్తులు నూటికి నూరుపాళ్లు గ్యారంటీ ఇచ్చారు. ఉతికి ధరించండి, (ఇస్త్రీ చేయనక్కరలేదు) అనే ఈ నినాదము అమెరికాలో ప్రారంభమై జర్మనీలో ఇటీవలే ప్రవేశించింది. (మనకు వింతగాదు, చెరిలిన్‌లు, కానేలిన్‌లు విద్యార్థులు ఉద్యోగులు అభిమానాన్ని చూరగొన్నవి).

మూడు దశాబ్దాల క్రితం వరకూ జర్మన్ గృహిణికి ఇస్త్రీ తెలియడ నుంచి విముక్తి అనేది ఒక కలగానే ఉండేది. కాని నేడువస్త్రోత్పత్తిలో రసాయనిక ద్రవ్యాల ప్రమేయం ఏర్పడటంతో అనుకోని సంఘటనలు జరిగాయి. రసాయనిక శాస్త్రజ్ఞులు ప్రతి నీ, ఉన్నిని విడిచి అన్నం అలాగే ఉండే కృత్రిమ వస్త్రాలు తయారు చేసే విధానం కనుగొనటంతో విజయం సాధించటముతో ఆరంగంలో విప్లవ శకమే ప్రారంభమైంది. కాని రసాయనిక ద్రవ్యాల్లో తయారయే, ఈ కృత్రిమ నూలు అనుకోని సమస్యలను తెచ్చిపెట్టింది. నీరు ఇంకకుండా, లేదు ఎక్కువగా చేరకుండా, మడతలు సలగకుండా, ఇస్త్రీ చేయకుండా, ఉతకగానే ధరించటానికి వీలయ్యేట్లు 'పేరింగ్ విధానం, "హాల్ డస్ విధానాలు" అవలంబించ జడ్డాయి. యివి యెక్కువ వ్యయప్రయాసలతో కూడుకున్నవి.

అయినా, యెగుమతి సమయాల్లో ఎక్కువ కాలం రవాణాలో ఉండటం వలన, ఖర్చుగాక నిలువ వుండటము జరిగినా వస్త్రాల రంగు మారిపోవడం జరిగి అతుక్కుపోవటంవంటి ప్రమాదాలు ఏర్పడుతున్నాయి. ఈ పద్ధతుల్లో సత్రిమతమౌతున్న శాస్త్రజ్ఞులు ప్రయోగశాలల్లో రకరకాల రసాయనిక ద్రవ్యాల్లో కుస్తీ లుపట్టుతున్నారు.

ఏదో ఇటువంటి కాలాన్నిట్టలు కలిగినా, 'ఉతికి తొడుక్కోండి' అనేనినాదాన్ని జర్మనీని యెక్కువగా ఆకర్షించింది; ఒక విశేషమై కూర్చుంది. స్త్రీ పురుషులకు, బాలబాలికలకు రకరకాల దుస్తులు, రంగురంగుల దుస్తులు అన్ని కాలాల్లోనూ, అన్నిరకాల ధరించగల దుస్తులు, ఇస్త్రీ చేయాల్సిన అవసరం లేదు. స్వయంగా గాని, యంత్ర సహాయముతో గాని ఉతికి, ధరించవచ్చు. వీటి తయారు జర్మన్ మహిళలు ఎగబడుతున్నారంటే వింతే లేదు.

(యు. పి. ఎస్)

సిద్ధిపేట చేనేత సహకార సంఘం

చతుర్థవార్షిక మహాసభ

సిద్ధిపేట, జనవరి 24

తేది 19-1-1966న మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా టాకీసులో సిద్ధిపేట చేనేతసహకారసంఘ చతుర్థవార్షిక మహాసభ శ్రీ లోడ రామచంద్రం బి.ఎ.ఎల్.ఎల్.బి గారి అధ్యక్షతన జరుపబడినది. మహాసభ ప్రారంభించుటకు మొదలు స్వర్గీయ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిగారి నిర్యాణముపట్ల సంతాప తీర్మానము చేయబడినది.

శ్రీ పి.వి. రాజేశ్వరరావు బి.ఎ.ఎల్.ఎల్.బి. గారిచే మహాసభ ప్రారంభించబడినది.

ఈమహాసభకు సుమారు500సభ్యులు హాజరయి మ సభను జయప్రదముగా జరుపుకొని ఎన్నికలలో ఈ దిగువవారిని కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకొనబడినారు.

శ్రీయుతులు లోడ రామచంద్రం బి.ఎ.ఎల్.ఎల్.బి. అధ్యక్షులు, గూడూరి కూచయ్య ఉపాధ్యక్షులు, గుండు గౌరయ్య కార్యదర్శి, వీరబత్తిని రాజయ్య కోశాధిపతి, కార్యవర్గ సభ్యులు: ఏమగుపట్ల బాలయ్య, కడవెర్గు రాజయ్య, అంకం నారాయణ, పిట్ల లక్ష్మీనరసయ్య గడ్డం సత్తయ్య, మామిడ్యాల రాజయ్య. ---

భారత-పాకిస్తాన్ సైనిక ప్రతినిధుల సమావేశము

న్యూఢిల్లీ, జన 24

యుద్ధవిరామ సమితి అధ్యక్షుడు భారత-పాకిస్తాన్ సైనిక ప్రతినిధులు అమృత్‌సర్‌లో కలుసుకుంటారు.

భద్రతా సమితి తీర్మానంలో సూచించబడినట్లు, ఫిబ్రవరి 25వ తేదిలోపల ఉభయపక్షాల సైనికబలాలనూ వెనుకకు ఉపసంహరించుటకు తీసికొనదగు చర్యలనుగూర్చి వీరు చర్చిస్తారు. ఈ తేదీలోపల ఉపసంహరణ జరుగాలని తాష్కెంట్ ఒప్పందంలో కూడా పేర్కొనబడినది.

మొక్కల పెంపకంలో అణు రేడియేషను వినియోగం

మొక్కలకు నిర్మితమైన మోతాదులలో, ఎక్స్‌రేగా మార్చే న్యూట్రాములు, ప్రోటానులు మొదలయిన అణురేడియేషన్‌కు గురిచేస్తే వాటి జాలాలు జీవకణ నిర్మాణాలలో మార్పులు వస్తాయి. దీనివలితముగా వాటి అనువంశిక లక్షణాలు మారిపోతాయి. ఇలాంటి కొత్త లక్షణాలు గల మొక్కలను 'మ్యుటాంట్స్' మారిన మొక్కలు అంటారు. ఈ రేడియేషన్ పద్ధతినుపయోగించి, సోస్ అలిజినియన్ డి ఎస్సి నాయకత్వానవడుపబడే యాంటీ బియాటిక్ సంస్థ, కుర్సతోన్ అణుశక్తి సంస్థలలోని పరిశోధకులు పశువులకు ఇచ్చే ఆహారములో వాటిని యెక్కువ లభిసేటట్లు చేసే ఎమినో యాసిడ్సు, లైసిలు మొదలయిన విలువగల పదార్థాలను కనిపెట్టారు. దీని మూలముగా మందులలోనూ, వ్యవసాయంలోనూ యాంటీ బయాటిక్స్‌ను, విటమిన్‌లను పెద్ద యెత్తున ఉపయోగించడానికి వీలవుతోంది.

ఇటీవల మేము పనిచేసే జీవభౌతిక శాస్త్ర సంస్థ, విత్తనాలకు గామా కిరణాలను, తీవ్రమైన నూ ట్రాన్ రేడియేషనను ప్రక్రియలను జరిపే కేంద్రంగా తయారయింది- దేశం పలు ప్రాంతాలనుండి యీ చికిత్స కోసము విత్తనాలు అక్కడికి వస్తున్నాయి. మాలేబరేటరీలో కాయ ధాన్యాలకు యెక్కువ తరచుగా సంభవించే బూజు వట్టే తెగులును గురించి పరిశోధనలు జరుపుతున్నాము. రేడియేషనుకు గురి చేయడము ద్వారా వాటిలో ఆరోగ నిరోధక శక్తిని యెక్కువ చేసే విషయం పరిశీలిస్తున్నాము. అందులోనుము మేము రేడియేషను ప్రభావానికి గురిచేసిన విత్తనాలకు కావాలని అ వ్యాధి పోరాటట్లు చేస్తున్నాము. తట్టుకోలిగిన విత్తనాలను వేరు చేస్తున్నాము. వాటి మొలకొంకుండే వ్యాధి నిరోధక శక్తి కూడా పరీక్షింపబడుతోంది.

ఒకటిన్నర రెట్లు యెక్కువ కాయలు కానే కొత్తరకము టొమాటోలను మేము సృష్టించాము- అలాగే వాటిలో మరుగుజ్జు రకాలను కూడా సృష్టించాము.

ఉజ్బెకు, అజర్ బైజాన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తులలోని పరిశోధకులు కొత్తరకం పత్తి మొక్కలను సృష్టించారు. అందులో ప్రత్యేకించి అస్తి చాయకమైనది, 20 వేల రోయెటిజన్స్ మోతాదులో గామాకిరణాలకు గురిచేయబడిన పత్తి మొక్క. ముదురు పచ్చరంగుగల ఆకులతో అతిగుబురుగా పెరుగుతుంది. దాని కాయలు పెద్దవిగా వుండి చాలా యెక్కువ పత్తిని ఇస్తాయి. పత్తి పీచు కూడా పొడుగ్గా వుంటుంది. రేడియేషనుకు గురి చేయబడక పూర్వం 7 కాయలు కాసే కొమ్మ ఇప్పుడు 10 కాయలకు పైగా కాస్తున్నది. ఈ పంటను ఇప్పుడు పెద్ద యెత్తునపరిడించాలనిఆలోచిస్తున్నారు.

పైరీయాలోని జీవోత్పత్తిశాస్త్ర సంస్థవారు కూడా గొప్ప విజయాలను సాధించారు, ఎ|పాన్, సెడోన్, ఎర్లిరోజ్ అనే రకాలకు చెందిన బంగాళాదుంపలను 15 నిమిషాల నుండి 8 వేల రోయెంటిజన్‌లవరకూ ఎక్సు-రేలకూ గామా కిరణాలకూ గురిచేశారు. దీని ఫలితంగా పంట యెక్కువ అవడమే గాక దుంపలలో పిండి పదార్థంకూడా యెక్కువ అయింది. వాటి రోగ నిరోధకశక్తి పెరిగింది. ఈ పంటలను పెద్ద యెత్తున వ్యాపార పరంగా పండించటానికి పరీక్షలు జరుగుతున్నాయి.

ఈ పద్ధతిలో మొక్క జొన్నలో కూడ కొత్త రకం మొక్కలుసృష్టించబడ్డాయి. రుస్తోవ్ విశ్వవిద్యాలయము వారు, సూర్యకాంతపు మొక్కలలో యెక్కువ కొమ్మలు గలిగి, బూజు పట్టే తెగులును తట్టుకోగలవాటిని సృష్టించారు. సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు సైబీరియన్ శాఖలో జీవోత్పత్తి పరిశోధక సంస్థవారు, మంచి పంటనిచ్చే సోయా చిక్కుడును, త్వరగాపండుటకువచ్చేదానినిసృష్టించారు

పైన చెప్పిన వాటినన్నిటిని పెద్ద యెత్తున వ్యాపార పంటలు పండించడానికి పరీక్షలు జరుగుతున్నాయి. సైబీరియన్ జీవోత్పత్తి పరిశోధక సంస్థవారు మాలేబరేటరీ సహకారముతో, అరుకొత్త రకాల గోధుమ, జొన్న, దుంప, టొమాటోలను సృష్టించారు.

జార్జియాలో త్బిలిసి దగ్గరనున్న ప్రయోగాత్మక మొక్కల పెంపక కేంద్రములో రేడియేషను ద్వారా మార్పు చేయబడిన కొత్త రకాల మొక్కలు పెంచబడుతున్నాయి. జార్జియాలో పెరిగే చిక్కుడు, సోయా చిక్కుడుగింజలకు జీవభౌతికశాస్త్ర పరిశోధకసంస్థవారు గామా కిరణ రేడియేషను చికిత్సచేశారు. ప్రాథమికపరీక్షలు జరిపి వాటిలోఉత్తమమైనవారిని పరిచారు అని మంచి పంటనిస్తాయని తేలింది. వాటి పేర్లు రేడియోలా-1175, రేడియోలా-1177. అని 60-90 శాతం ఎక్కువ పంట నిస్తున్నాయి.

జార్జియాలోని మొక్కల పెంపక కేంద్రం వారు "యూనివర్సల్ జార్జియా వండర్" అనే మరో రెండురకాల నూతన్ సోయా, చిక్కుడుమొక్కలను సృష్టించారు. మొదటి రకము సోయా, చిక్కుడు మామూలు వాటి కంటె హెక్టారుకు 850 కిలో గ్రాముల అదనపు పంట నిస్తుంది. ఆ మొక్కల ఆకులు, గింజలు కూడా పెద్దవిగా వుంటాయి. వీటి రొట్టే పశువులకు గ్రాసముగా కూడా ఉపయోగపడుతుంది.

సోవియట్ జీవోత్పత్తి శాస్త్రసంస్థ వారు దీర్ఘకాలంపట్టే రోదసీ యాత్రలలో యాత్రికులకు ప్రాణవాయువును, ఆహారాన్ని ఇచ్చే కొత్తరకం మొక్కలనుసృష్టించడంలోనిమగ్నులై వున్నారు.

మానవ శరీరముపై సూర్యకిరణ ప్రభావము

సోచీ సముద్ర తీరంలో కర్పూరపు వనంలో ఒక తెల్లని చిన్న భవనము వుంది. ఆ భవనంలో భూగోళ సంబంధమైన అయస్కాంత తరంగాల సాంద్రతనూ వాటిలో వచ్చే మార్పులను నమోదుచేసే మేగ్నెటోగ్రాఫ్ అనే ఒక పాదరసం అమర్చబడివుంది. సాధారణముగా ఆ పాదరసం గ్రాఫ్ కాగితం తిన్నని గీతనే గీస్తూవుంటుంది. కాని ఒక్కొక్కప్పుడు తిన్నని గీతకు బదులు వంకర టింకర గీతలు కనిపిస్తూవుంటాయి. ఈ వంకరలు క్రమంగా ఎక్కువ అవుతూవుంటాయి కూడా. అలా అరిగిందంటే అయస్కాంతపు తుఫాను వస్తోందన్నమాట. అది వస్తే ఆ సోరీ ఆరోగ్య కేంద్రంలోవుండే హృద్రోగులకూ, రక్తపు పోటుతో బాధపడే వారికీ, నరాల వ్యాధులతో బాధపడే వారికి ఒక హెచ్చరిక చేయబడుతుంది. ఆ ప్రమాదపు వాతావరణాన్ని తట్టుకొనగల్గిన ఆహార నియమాన్ని పాటించవలసి వుంటుంది. నిజానికి, సూర్యకిరణాలకు ఎక్కువ గురికాకూడదు. అయస్కాంతపు తుఫాను మూలముగా కలిగే దుష్పరిణామాలనుండి కాపాడుకోడము కోసం ఆ జాగ్రత్తలు అవసరమవుతాయి- వాతావరణముందుగానూహించి మందులను కూడా ఇస్తారు-

పూర్వజాలల మూలముగా సంభవించే వ్యాధులుసోకకుండా తగుజాగ్రత్తలను తీసుకునే పద్ధతిని, కొద్ది సంవత్సరాలక్రితం, యూసోరీ ఆరోగ్య కేంద్రమే మొదట ప్రవేశపెట్టింది-

సూర్య సంబంధమైన రేడియేషనుకు భూగోళంమీద సంభవించే వ్యాధులకు గల సంబంధం ఏమిటో తెలుసుకోడం కోసం ఈ శతాబ్దారంభం నుంచీ కృషి జరుగుతోంది-ఈ విషయాన్ని గురించి కొంత సమాధానిస్తూ 1920 దశాబ్దపు ఆరంభంలో, ఈశ్యాసర్జ కొన్ని వ్యాసాలను ప్రచరించారు-

1930 దశాబ్దంలో ప్రొఫెసర్ మ్యుజ్జైన ఎమ్-ఫో రె, జి-సార్డో, జె-జె- వాలెటు, చాలా సమాచారాన్ని సేకరించి, ఆకస్మిక మరణాలలోనూ, ఇన్‌ఫారెక్షన్, అపోప్లెక్సీ మొదలైన వ్యాధులలోనూ, దీర్ఘవ్యాధులు తీవ్రమయిన వారిలోనూ 84శాతం సౌరజ్వాలా ప్రజ్వలన సమయంలోనే పుట్టుకవస్తున్నాయని చెప్పారు- ---

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర గవర్నరు శ్రీ నిత్యానంద కానుంగో, రాష్ట్ర ముఖ్యమంత్రి హితేంద్రదేశాయి, నగర మేయరు డాక్టరు సోమాభాయిదేశాయిలు చిత్రాభస్మపాత్రనుస్వీకరించారు. విమానాశ్రయానికి ప్రజలు విరివిగా వచ్చారు.

గ్వాలియరుకు చిత్రాభస్మం

మధ్యప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ శంకరదయాల్ శర్మ శ్రీ శాస్త్రి చిత్రాభస్మాన్ని గ్వాలియరుకు తీసుకొచ్చారు.

28-1-66 (శుక్రవారం) ఉదయం ఆటతో ప్రారంభం

దీపక్ - హైదరాబాద్ * నటరాజ్ - సికింద్రాబాద్

అనుమానాస్పదములతో నిండిన హత్యానేరపుగాథా చిత్రం.

సువర్ణా ఫిలిమ్స్:

ఆటబొమ్మలు

(తెలుగు)

తా: ఎస్. వి. రంగారావు, శాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దర్శకత్వం: జి. విశ్వనాథం

సంగీతం: కోదండపాణి

-ఎస్. ఎస్. ఎ పి. రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!



హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్

ప్రతిరోజు 3 ఆటలు: 2.30, 6.00, 9.30

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్: అనిల్ ప్రసాద్ ఎంటర్ ప్రైజెస్

7 వ సంయుక్తవారం



సాగర్ - హైదరాబాద్ * అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు

లక్ష్మి వరంగల్ రమేష్ నిజామాబాద్ శ్రీనివాస్ మహల్ ఖమ్మం మెట్

Edied printed and published by [illegible]
Golkonda Publications and Golkonda printing press P/L [illegible]